మెదక్ । సంగారెడ్డి । సిద్దిపేట
వార్త



## టేక్మాల్ మండల పరిషత్‌ను జడ్పీ సిఇవో ఆకస్మిక తనిఖీ



కార్యాలయాన్ని తనిఖీ చేస్తున్న జడ్పీ సీఈఓ

**టేక్మాల్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** టేక్మాల్ మండల పరిషత్ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ కార్యనిర్వాహణ అధికారి ఎల్లయ్య (జడ్పీ సీఈఓ) శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల కార్యాలయ రికార్డులను డిప్యూటీ సీఈఓ రంగాచార్యులు పరిశీలించారు. అనంతరం కార్యలయంలో మెక్కలు నాటారు. పచ్చదనం పరిశుభ్రత పట్ల అందరూ శ్రద్దకనబర్చలన్నారు.ఏవైనా ఇబ్బందు లుంటే మండల ప్రత్యేకాధికారుల దృష్టికి తీసుకెళ్లాని చెప్పారు.ఇందులో ఎంపిడిఓ విఠల్, ఎంపిఈఓ రియాజోద్దిన్ పాల్గొన్నారు.

## ధరణి సమస్యలు పెండింగ్‌లో పెట్టొద్దు : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**జహీరాబాద్, సెప్టెంబు 27, ప్రభాతవార్త:** ధరణి సమస్యలను ఎట్టి పరిస్థితిలోనే పెండింగ్‌లో పెట్టవద్దని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం నియోజకవర్గంలోని మండల కేంద్రమైన మొగుడంపల్లిలోని రెవిన్యూ కార్యాలయం, ట్రైబల్ వెల్ఫేర్ బాలికల గురుకుల జూనియర్ జూనియర్ కళాశాలలు కలెక్టర్ ఆస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ పరిధిలోని సమస్యలను తహసీల్దార్‌లు వెంట వెంటనే పరిష్కరించాలని జిల్లా తహసీల్దార్‌లకు సూచించారు. ఆర్డీఓ, కలెక్టర్ కార్యాలయాలకు పంపే రెవిన్యూ కార్యలయం నుంచి పంపే ఫైల్స్‌కు అన్ని ధృవపత్రాలను జత చేసి పంపాలని సూచించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా వాణిలో వచ్చే ధరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించేలా చొరవ తీసుకోవాలన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ బాలికల గురుకుల జూనియర్ కళాశాలను తనిఖీ చేసి వసతి గృహంలోని విద్యార్థులను పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన విద్య, ఆహారాన్ని అందించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి చంద్రశేఖర్, మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, ఆర్‌డిఓ రాజు, ఆయా శాఖల అధికారులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షిస్తున్న కలెక్టర్ క్రాంతి వల్లూరు

### మొగుడంపల్లి మండలంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన

### -ఎత్తిపోతలను తిలకించిన క్రాంతి వల్లూరు

**జహీరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సుడిగాలి పర్యటన చేశారు. ప్రపంచ పర్యటన దినోత్సవాన్ని పురస్క రించుకుని జాడిమల్కాపూర్ ప్రాంతంలోని ఎత్తిపోతలను సందర్శించి జాలువారుతున్న నీటి తీరును ఆస్వాదించారు. మొగుడంపల్లిలోని తహ సీల్దార్ కార్యాలయాన్ని, గిరిజన బాలికల గురుకుల పాఠశాలను సంద ర్శించారు. తహసీల్దార్ కార్యాలయంలోని రికార్డులను, గదులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్‌డిఓ ఎస్ రాజు, తహసీల్దార్ హసీనా బేగంలతో కలెక్టర్ అభివృద్ధి పనులపై సమీక్షించారు. గురుకులపాఠశాలకు చేరుకుని హాస్టల్‌లోని వంట గదులను, ఆహార పదార్థాలను కలెక్టర్ పరిశీలించారు. తరగతి గదిలోకి చేరుకుని విద్యార్థులను పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు.

### తెలంగాణ పోరుబిడ్డ కొండా లక్ష్మణ్ బాపూజీ

### -జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్

**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** తెలంగాణ పోరు బిడ్డ, ఉద్యమ జీవి కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని రామ్‌దాస్ చౌరస్తాలో కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ సమాజం పట్ల అంకితభావంతో, సేవా దృక్పథంతో, అన్ని వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడ్డారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన తొలి, మలి దశ పోరుబిడ్డ కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. తెలంగాణ కోసం మంత్రి పదవికి రాజీనామా చేసిన నిక్కార్సైనా నాయకులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలిపారు. తెలంగాణ సమాజం కోసం జీవించిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. తెలంగాణ కోసం, బహుజన వర్గాల హక్కులు, రాజ్యాధికారం కోసం పోరాడి యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రజల అస్థిత్వం కోసం పోరాడారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమాధికారి నాగరాజుగౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కలెక్టర్ కార్యాలయంలో...**

కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ రాహుల్ రాజ్ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నాగరాజుగౌడ్, సామాజిక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

**నివాళులర్పించిన హరీష్‌రావు**

**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** బిసి సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సిద్దిపేటలోని సిరిసిల్ల రోడ్డులో సుడా పార్కు వద్దగల ఆయన విగ్రహా నికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు పూలమాలలువేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త అని కొనియాడారు. తెలంగాణ తిరుగుబాటులో పాల్గొన్న భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడు, ఉద్యమకారుడని తెలంగాణ సాధన కోసం జీవితాంతం పోరాడిన గొప్ప వ్యక్తి అన్నారు. కార్య క్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మంజులరాజనర్సు, జిల్లా పద్మశాలిసంఘం అధ్యక్షులు డా॥కస్తూరి సతీష్ పద్మశాలి సంఘం కన్వీనర్ బూర మల్లేశం, పద్మశాలి సంఘం నాయకులు కాముని రాజేశం, మల్లేశం, చేర్యాల మల్లికార్జున్, బిఆర్‌ఎస్ కౌన్సిలర్లు, నాయకుల రాజనర్సు, గుండు రవితేజ పాల్గొన్నారు.

### లక్ష్యాల మేరకు ప్రాధాన్యత రంగాలకు

### బ్యాంకు రుణాలు మంజూరు చేయాలి : కలెక్టర్ మను చౌదరి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** నిర్దేశించిన లక్ష్యాల మేరకు ప్రాధాన్య రంగాలకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి ఆదేశిం చారు. జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లాలోని యూబిఐ రీజినల్ మేనేజర్ వికాస్, ఎల్‌డిఎం హరిబాబు, అర్‌బిఐ ఐడిఓ తాన్య, ఎపిజి విబి ఆర్‌ఎం ఉదయ్ కిరణ్, డీసీసీబీ డిజిఎం విశ్వేశ్వర్, టిజిబి ఆర్‌ఎం బాలనాగు,నాబార్డు డిడిఎం నిఖిల్, జిల్లా అధికారులతో కలిసి నిర్వ హించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతు రుణమాఫీ బ్యాంకు అధికారుల వివిధ కారణాలతో జాప్యం చేయడం సరికాదన్నారు. బ్యాంకు అధికారుల పనితీరు మార్చుకోకుంటే ఎస్‌ఎల్‌సి ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. పిఎంఎఫ్‌ఎంఈ, పిఎంఈజీపి, ఎస్‌హెచ్‌జి లింకేజీలను త్వరగా పూర్తిచేయాలన్నారు. ఈ ఏడు ఎస్‌హెచ్‌జిలో 894 కోట్లకు గానూ 750 కోట్లు పూర్తి కాగా మిగితా టార్గెట్‌ను పూర్తి చేయాలని సూచించారు.ఈ యేడు చంద్లాపూర్‌లో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా సేవలందిస్తున్నట్లు తెలిపారు. అలాగే తునికి కలస గ్రామంలో కొత్త బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ లక్పత్ దీది పథకం ద్వారా ప్రతి ఎస్‌హెచ్‌జి గ్రూపులలో ఒకరికి రూ.1.5 లక్షలు ఎటువంటి సెక్యూరిటి లేకుండా లోన్ మంజూరు చేస్తున్నట్లు వివరించారు. సద్వినియోగం చేసుకోవాలన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మను చౌదరి



కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే పల్లా



పోటాపోటీగా నినాదాలు చేస్తున్న కార్యకర్తలు

# విద్య, వైద్యం, సంక్షేమానికి ప్రాధాన్యం

**మంత్రి కొండా సురేఖ**

**ఉద్రిక్తతల మధ్య ముగిసిన చెక్కులు పంపిణీ**

**చేర్యాల, సెప్టెంబర్ 27,ప్రభాతవార్త:** సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణంలోని ఓ ఫంక్షన్ హాలులో కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో కలిసి అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ 242 మంది లబ్ధిదారులకు అందజేశారు. అంతకుముందు స్వాతంత్ర్య సమర యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళుల ర్పించారు.ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ చేర్యాల మండలం కడవేర్గు బ్రిడ్జి పనులు ప్రారం భించి పనులు పూర్తి చేయాలని, చేర్యాల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు స్టాఫ్ మంజూరు చేసి కోర్టు ప్రారంభ మయ్యేలా చూడాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది, మందులు అందుబాటులో ఉంచాలని కోరారు. జన గామ నియోజకవర్గంలో వివిధ పనులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని త్వరగా పూర్తిచేయాలని మంత్రిని కోరారు. అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లా డుతూ ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని పేదల సంక్షేమానికి సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో తెలం గాణ సాధన, ఆశయాల సాధనకు కృషి చేస్తుందని అన్నారు. ముఖ్యంగా విద్య, వైద్యం, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రజలకు మేలు కలిగించే పథకాలను ఎవరు ప్రవేశ పెట్టిన తర్వాత వచ్చే ప్రభుత్వాలు అనుసరిస్తాయ న్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సరిదిద్దే దిశలో ప్రభు త్వం కృషి చేస్తుందని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను పూర్తిస్థాయిలో చెల్లిస్తామని తెలిపారు. ప్రభుత్వం ఆరు గ్యారంటీల ద్వారా రైతుల, మహిళల, యువత, పేదలకు లబ్ది చేకూరుతుందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తదితర పథకాల అమలు కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తుందన్నారు. చాలా కాలం నుండి పెండింగ్‌లో ఉన్న రేషన్ కార్డులను కుటుంబ సభ్యుల హెల్త్ వివ రాలు, రైతుల భూమి వివరాలు, పింఛన్లు తదితర అన్ని వివరాలతో స్మార్ట్ కార్డు రూపంలో త్వరలో అందించడం జరుగుతుందన్నారు. ప్రతిపక్షం పాత్ర చాలా గొప్పదని ప్రజల అభివృద్ధి సంక్షేమ లక్ష్యంగా ప్రతిపక్షం ఇచ్చే అన్ని సూచనలు సలహాలను తీసు కుంటామని అన్నారు.చేర్యాలలో అర్హులైన జర్నలిస్టు లకు డబుల్ బెడ్‌రూం ఇళ్లను మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలె క్టర్ రెవెన్యూ శ్రీనివాస్‌రెడ్డి, సిద్దిపేట ఆర్డీవో సదా నందం చేర్యాల మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, ఆయా గ్రామాల అధికారులు, కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**ప్లకార్డుల,కుర్చీలతో నినాదాలు...**

మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణి చేస్తున్న క్రమంలో కాంగ్రెస్, బిఆర్‌ఎస్ కార్యకర్తలు పోటా పోటీగా నినాదాలు చేశారు. బిఆర్‌ఎస్ కార్యకర్తలు తులం బంగారం ఎప్పుడిస్తారని ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలుపగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నినా దాలు చేశారు. దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. పోలీసులు జోక్యం చేసు కుని సద్దుమనిపించారు.



కలెక్టరేట్‌లో వినతి పత్రం అందిస్తున్న నాయకులు

### ప్రొటోకాల్ ఉల్లంఘించినవారిపై చర్యలు తీసుకోవాలి

### కలెక్టరేట్‌లో బిఆర్‌ఎస్ నాయకుల వినతి

**సిద్దిపేట అర్బన్,సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** ప్రభుత్వ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులను ఆహ్వానిస్తూ ప్రొటోకాల్ ఉల్లంఘించిన అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బిఆర్‌ఎస్ నాయకులు, దుబ్బాక మాజీ జడ్పీటిసి సభ్యులు రవీందర్‌రెడ్డి అన్నారు. బిఆర్‌ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సిద్దిపేట కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం సమర్పించి అనంతరం పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాకలో చెక్కుల పంపిణీలో ప్రొటోకాల్ ఉల్లంఘించారని కలెక్టర్, కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి అవకాశం కల్పించి వేదికపైకి పిలిచిన జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డిపై ప్రొటోకాల్ ఉల్లంఘన చర్యలు తీసుకో వాలన్నారు. ఎమ్మెల్యే ప్రొటోకాల్ పాటించాలని ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. శాంతియుతంగా ఉన్న దుబ్బాకలో ప్రొటో కాల్ పేరుతో ఉద్రిక్తలకు పాల్పడేటట్లు కాంగ్రెస్ ప్రేరేపిస్తుందన్నారు. ప్రొటోకాల్ ఉల్లంఘించి శాంతిభద్రతలకు సమస్యలు సృష్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తోట కమలాకర్‌రెడ్డి, జీడిపల్లి రాంరెడ్డి, పాల సాయిరాం, మోహన్‌లాల్, కొత్త కిషన్‌రెడ్డి, స్వామి, రాజిరెడ్డి, రాజు,బైరాగౌడ్, శ్రీకాంత్,ఎల్లం, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### బతుకమ్మ ఆడేలా దళిత మహిళలకు అవగాహన కల్పించాలి



కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న ఏగొండస్వామి

**గజ్వేల్, సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త):** సిద్దిపేట జిల్లాలోని పలు గ్రామాల్లో తోటి మహిళలతో కలిసి బతుకమ్మ ఆడలేక దళిత మహిళలు అవమానపడుతున్న పరిస్థితి ఉందని, పౌరహక్కుల దినం రోజున నిర్వ హించే అవగాహన కార్యక్రమంలో బతుకమ్మ ఆడని గ్రామాల్లో అందరూ బతుకమ్మ ఆడేవిధంగా అవగాహన కల్పించి అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణులు శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారి ఎస్‌కె.అబ్దుల్ రహమాన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని గజ్వేల్, రాయపోల్, భూంపల్లి, మర్కుక్‌తో పాటు పలు మండలాల్లోని కొన్ని గ్రామాల్లో దళిత మహిళలు బతుకమ్మ పండుగకు దూరంగా ఉంటున్నారని తెలిపారు. గ్రామాల్లో సమాన త్వాన్ని తెలియజేస్తూ మనుషులందరూ సమానమని, మూఢ నమ్మకాలను, అంటరానితనాన్ని నిర్మూలించడానికి, మనుషుల మధ్య పరస్పర గౌరవం, ఐక్యత ఉండాలని సూచిస్తూ పౌరహక్కుల దినోత్సవాన్ని జరపాలని కోరారు.

### పున్న స్వామి మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలి

**రామాయంపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** సుతార్‌పల్లి గ్రామానికి చెందిన పున్నస్వామి మృతికి కారకులైనవారిపై చర్యలుతీసుకొని న్యాయం చేయాలని కోరుతూ అతని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కలిసి జెసికి, తాసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. భర్త పున్నస్వామి చనిపోయిన విషయం జిల్లా మొత్తం తెలిసిందేనని, ఆయన సూసైడ్ చేసుకోవడానికి కారణాలు అతని నోటితోనే చెప్పి మరి సూసైడ్ చేసుకున్న విషయం ప్రజలు, పోలీసు అధికారులు వీడియోలు చూడడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. అయినా ఇంకా నేరస్తులపైన చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు వెంటనే స్పందించి పున్న స్వామి మృతికి బాధ్యులను వారిపై చట్టరిత్యా తగిన చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు జాయింట్ కలెక్టర్‌కు, రామాయంపేట తాసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.



జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం



రాస్తారోకో నిర్వహిస్తున్న సిపిఐ నాయకులు

## సామాన్యుల నడ్డి విరుస్తున్న కేంద్రం

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్

**హుస్నాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** కేంద్రంలో బిజెపి అధికారం లోకి వచ్చిన నుండి నిత్యావసర సరుకుల ధరలు పెంచుతూ సామాన్యుల నడ్డి విరుస్తోందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్ మండిపడ్డారు. శుక్ర వారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ నాయకులతోకలసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో సామాన్యులపై భారం మోపుతూ మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తుందన్నారు.ఎన్నికల సమయంలో పేదల సంక్షేమానికి కృషి చేస్తానని నమ్మబలికిన మోడీ సామాన్యు లను నిలువు దోపిడీ చేస్తున్నారన్నారు. నిత్యావసర వస్తుల ధరలను వెంటనే తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సంజీవరెడ్డి, బాలయ్య, జనగామ రాజ్‌కుమార్, కుమారస్వామి, ప్రసాద్, అక్బర్ పాల్గొన్నారు.

### ఉపాధ్యాయుల హేతుబద్దీకరణ జీవోను ఉపసంహరించాలి

### -టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంగయ్య

**కొల్చారం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల హేతుబద్దీకరణ జీవోను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించాలని, ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక టీచర్‌ను నియమించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సంగయ్య అన్నారు. శుక్రవారం టీపీటీఎఫ్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు సంగయ్య అధ్యక్షతన జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండల్‌రెడ్డి, రాష్ట్ర మాజీ కార్యదర్శి ఆకుల రాంకిషన్, ఆడిట్ కమిటీ కన్వీనర్ యాదగిరి, ఉపాధ్యాయ దర్శిని ఎడిటర్ శశిధర్‌రెడిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సంగయ్య మాట్లాడుతూ ఇప్పుడిప్పుడే పాఠశాలలు కుదురుకుంటున్నాయి అన్న సందర్భంగా ఉపాధ్యాయ హేతుబద్దీకరణకు సంబంధించిన జీవో నెంబర్ 25 పాఠశాలలను నిర్వీర్యం చేసే అవకాశం ఉందన్నారు. జీవోను సవరించాలని, నూతనంగా మండల విద్యాధికారులను ప్రభుత్వం నియమించినప్పటికీ సీనియారిటీని విస్మరించడం సరికాదని అన్నారు. వెంటనే సీనియారిటీ ప్రకారం మండల విద్యాధికారులను నియమించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకట్రామిరెడ్డిలు మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల ఉపాధ్యాయుల సర్దుబాటుకు సంబంధించి రేషనలైజేషన్ జీవో నెంబర్ 25 ను విడుదల చేసిందని, ఈ జీవో పూర్తి అశాస్త్రీయమైందని అన్నారు. ఇది ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను మూసివేసి ప్రైవేట్ పరం చేయడంలో కుట్రలో భాగంగానే విడుదల చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు నజీరోద్దీన్, యాదగిరి, భాగ్యలక్ష్మీ, విఠల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు సాయిబాబా, కొమ్మ శ్రీనివాస్, రాజయ్య, దేవిసింగ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు హీరాలాల్, మధుసూదన్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మంగా సురేందర్‌గౌడ్, నసీరుద్దీన్, సురేందర్, పిండి నాగరాజు, పీర్‌సింగ్, సత్యనారాయణ, యాచమ్ రాజశేఖర్, నర్సింలు, రత్నాకర్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.



బిజెపి ఎంపి రఘునందన్‌రావును సన్మానిస్తున్న దృశ్యం

## విద్యార్థి అభివృద్ధికి విజ్ఞాన ప్రదర్శనలు దోహదం

### ఎంపి రఘునందన్‌రావు

**రామచంద్రాపురం, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** విద్యార్థి అభివృద్ధికి విజ్ఞాన ప్రదర్శనలు దోహదం చేస్తాయని మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు అన్నారు. శుక్రవారం భరతినగర్ విద్యా భారతి పాఠశాలలో సరస్వతి విద్యా పీఠం ప్రాంత స్థాయి గణిత విజ్ఞాన సాంస్కృతిక మేళా ముగింపు కార్యక్రమ నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపి రఘునందన్‌రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులకు చిన్ననాటి నుంచే గణిత, విజ్ఞాన పరిశోధనలపై అవగాహన కల్పించారు.పాఠశాలల్లో ఇలాంటి మేళాలను నిర్వహించడంతో విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలు బయటకు వస్తాయన్నారు భారతదేశంలో జాతీయ మూలాలకు అనుగుణంగా విద్యా బోధన జరగాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. సరస్వతి విద్యాపీఠం ఆధ్వ ర్యంలో భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు బోధించడం అభి నందనీయమన్నారు. ప్రదర్శనలో రాష్ట్ర వ్యాప్తంగా 185 పాఠశాలల నుంచి 500 మంది విద్యార్థులు 400 ప్రదర్శనలు ప్రదర్శించడం అభినందనీయమ న్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సరస్వతి విద్యాపీఠం దక్షిత మధ్య ప్రాంత అధ్యక్షులు విశ్రాంత ఐఎఎస్ డాక్టర్ చామర్తి ఉమామహేశ్వరరావు, దక్షిత మధ్య ప్రాంత కార్యదర్శి లింగం సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పథకమూరి శ్రీని వాస్, విద్యాభారతి సమితి అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు అవధానులు, ప్రధాన కార్యదర్శి గాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

## ఛలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి

**పటాన్‌చెరు, సెప్టెంబరు 27,ప్రభాతవార్త:** సమస్యల పరిష్కారం కోసం నేడు ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటి సభ్యులు కే రాజయ్య అన్నారు. శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో మండలంలోని పాశమైలారం పారిశ్రామిక వాడలో ఛలో కలెక్టరేట్ ప్రచార జాతను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐటియూ రాష్ట్ర కమిటి సభ్యులు రాజయ్య మాట్లాడుతూ కార్మికుల 44 చట్టాలను కేంద్ర ప్రభుత్వం నూతనంగా తిసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే కనీస వేతనాన్ని 26వేల రుపాయలుగా నిర్ణయించాలన్నారరు. రిటైర్డ్ అయిన తరువాత 9వేలకు పెంచి అమలు చేయాలని తెలిపారు. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన అన్ని జిల్లా కలెక్టరేట్‌లను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కార్మికవర్గాలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కారికమక నాయకులు శాంత కుమార్, మహేశ్వర్‌రెడ్డి, జైపాల్ శ్రీకాంత్, సుధాకర్,మురళి, హసీఫ్ పాల్గొన్నారు.

# పర్యాటక కేంద్రంగా మెదక్ జిల్లాను తయారు చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**




మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** మెదక్ జిల్లాను పర్యాటక కేంద్రంగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం మెదక్ కలెక్టర్ కార్యాలయంలోని సమా వేశ మందిరంలో ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ హాజరయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలన్నారు. మెదక్ జిల్లాలో ఎన్నో పార్యటక కేంద్రాలు ఉన్నాయన్నారు. పర్యాటక ప్రాముఖ్యత, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ, ఆర్థిక విలువల గురించి అంతర్జాతీయంగా ప్రజలకు అవగాహన కల్పించే దిశగా ఈ టూరిజం డేను నిర్వహిస్తారన్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా పర్యాటక రంగం ఎంతో అభివృద్ధి చెందుతూ వస్తుం దని, ఎన్నో అందమైనప్రదేశాలు, చారిత్రాత్మక నిర్మా ణాలు పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నా యని, ప్రజలను ఆకర్షించేందుకు కొన్ని టూరిజం ఆర్గనైజేషన్స్ వివిధ రకాల పోటీలను కూడా నిర్వహి స్తున్నాయని, అందేలో అభివృద్ధి చెందుతున్న దేశా లకు టూరిజం ఎక్కువ ఆదాయం తెచ్చిపెడుతోంద న్నారు. పర్యాటక దినోత్సవం సందర్భంగా జిల్లా పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలలో విజేతలైన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. పర్యాటక దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన ఫోటో గ్యాలరీని కలెక్టర్, అధికారులు తిలకరించారు. ఫోటో గ్యాలరీ ఏర్పాటు చేసిన ఫోటోగ్రాఫర్లను సర్టిఫికెట్, మెమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈవో ఎల్లయ్య, జిల్లా అటవీ అధికారి జోజో తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య

**ములుగు, సెప్టెంబరు 27 (ప్రభాతవార్త):** కుటుంబ కలహాలతో వివాహిత చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ములుగు మండలం జప్తిసింగాయిపల్లి గ్రామంలో జరిగింది. ఎస్ఐ విజయ్‌కుమార్ కథనం ప్రకారం... ములుగు మండలం క్షీరసాగర్ గ్రామానికి చెందిన కుకునూరి రమేష్ కూతురు మమత(22)ను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడ్చల్‌మండలం రావణకోల్ గ్రామానికి చెందిన తరిగొప్పుల నర్సింలుకు ఇచ్చి వివాహం జరిపించారు. వీరికి మూడు సంవత్సరాల కూతురు ఉన్నది. కొన్ని నెలలుగా భార్యభర్తల మధ్య గొడవలు జరగడంతో క్షీర సాగర్‌లోని తల్లిగారి ఇంటికి వచ్చి ఉంటూ మండలకేంద్రం సమీపంలో ఉన్న అటవీ కళాశాలలో రోజువారి కూలీకి వెళ్తూ జీవనం సాగిస్తుంది. ఈ క్రమంలో ఈనెల 24వ తేదీన రోజూలాగే పనికి వెళ్లిన మమత సాయంత్రం ఇంటికి రాకపోయేసరికి తండ్రి రమేష్ ములుగు పోలీసు లకు ఫిర్యాదు చేశాడు. జప్తిసింగాయిపల్లి గ్రామ శివారులోగల మర్రి కుంట చెరువులో శుక్రవారం మమత మృతదేహం కనిపించడంతో విష యం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పరిశీ లించి మమతగా గుర్తించారు. కుటుంబసభ్యులకు సమాచారం అందించి వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.

## విద్యుదాఘాతంతో రైతు మృతి

**నంగునూర్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** విద్యుత్ షాక్‌తో రైతు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఘనాపూర్‌లో శుక్రవారం జరిగింది. పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. అదే గ్రామానికి చెందిన రైతు కరెడ్ల రాంచంద్రారెడ్డి(59) పొలం వద్ద ప్రమా దవశాత్తు కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఈ క్రమంలో రాంచంద్రారెడ్డి ఎంతకు ఇంటికి రాకపోయేసరికి కుటుంబ సభ్యులు అతడికి ఎన్నిసార్లు ఫోన్‌చేసినా స్పందించకపోవడంతో కుటుం బీకులు వ్యవసాయ బావివద్దకు వెళ్లి చూడగా మృతి చెంది ఉన్నాడు. మృతుడికి భార్య, నలుగురు కూతుర్లు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాజగోపాల్‌పేట ఎస్ఐ ఎం.డి. అసిఫ్ తెలిపారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** స్వాతంత్ర సమరం తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ పాత్ర మరువలేనిదని పద్మ శాలి సంఘం నాయకులు అన్నారు. శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని చిన్నశంకరంపేటలో పద్మశాలి సంఘం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, కిష్టయ్య, దామోదర్, శ్రీహరి, సిద్దిరాములు తదితరులు పాల్గొన్నారు.

**చిన్నశంకరంపేటలో...**

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 27,ప్రభాతవార్త:** స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ కోసం సర్వస్వం ధారపోసిన త్యాగశీలి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని చిన్నశంకరంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శశిధర్ అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్బంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆయన బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఉచిత వైద్య శిబిరం

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 27,ప్రభాతవార్త:** మెడిసిటి ఆసుపత్రి వారి సౌజన్యంతో శుక్రవారం మండల పరిధి వెంకట్‌రావుపల్లిలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 180 మందికి వైద్య పరీక్షలను నిర్వహించి అవసరమైన వారికి మందులను అందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వెంకటయ్య, ఎంపీడీవో దామోదర్, వైద్యులు దీపిక, హరిష్, శ్రేయలు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటారని మండల ప్రత్యేకాధికారి వెంకటయ్య తెలిపారు. మండల పరిధి శాలిపేట,ఖాజాపూర్ గ్రామాలో పర్యటించి స్వచ్చతాహీ సేవా కార్యక్రమంలో పాల్గోని గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత,పట్టణ స్వచ్చతలక్ష్యంగా సేవా పనులు సమర్థవంతంగా జరగాలన్నారు. స్వచ్చత పనులు, మొక్కల పెంపకంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, నిల్వ ఉన్న నిటిని తొలగించుకోవాలన్నారు. పారిశుద్యంపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. అనంతరం వెంకట్‌రావుపల్లి, రామాయపల్లిలోని అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో దామోదర్ పాల్గొన్నారు.

## పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలి

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 27,ప్రభాతవార్త:** ఉపాధ్యాయ పిఆర్‌సిని వెంటనే ప్రకటించి అమలు చేయాలని తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం నాడు తపస్ చిన్నశంకరంపేట మండల శాఖ ఆధ్వర్యంలో సూరారం,ధర్పల్లి,చందంపేట, రుద్రారం పాఠశాలల్లో తపస్ సభ్యత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని డిమాండ్‌చేశారు. అదేవిధంగా ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ డిఎలను వెంటనే విడుదల చేయాలని, పిఆర్‌సిని ప్రకటించి అమలు చేయాలని, ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామిలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ మెదక్ జిల్లా బాధ్యులు వై మాధవి, రఘుషా, అల్లం ఆంజనేయులు, మండల బాధ్యులు మహేష్,శ్రీహరి, ఉపధ్యాయులు మంగరాణి, మంగ శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులున్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం : ఎమ్మెల్యే

**పటాన్‌చెరు, సెప్టెంబరు 27,ప్రభాతవార్త:** పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని బాలింతలకు, గర్భిణిలకు పౌష్టికాహారం ప్రాధాన్యతను తెలియచేస్తూ వారి ఆరోగ్య పరిరక్షణలో అంగన్‌వాడీ సేవలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. అంగన్‌వాడీ శాఖ ఆధ్వర్యంలో పటాన్‌చెరు పట్టణంలోని జిహెచ్‌ఎంసి మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన పోషన్ అభియాన్ -పోషణ మాసోత్సవ కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పోషకాహర లోపంతో ఎదుగుదలలేని పిల్లల సంఖ్య రోజు రోజుకి పెరుగుతుందని, తక్కువ బరువుతో పుట్టే పిల్లలు, బలహీనంగా ఉంటే గర్భిణీలు మాతశిశు మరణాల సంఖ్య తగ్గించేందుకు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు మెట్టు కుమార్‌యాదవ్, పుష్ప నగేష్, జిహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ సురేష్, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, ఐసిడిఎస్ ప్రాజెక్టు మెనేజర్ సురేష్, సిబ్బంది,మహిళలు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

**దుబ్బాక (అక్బర్‌పేటభూంపల్లి), సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** అక్బర్‌పేట భూంపల్లి మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో బీసీ కాలనిలో నీటి సమస్య ఉండగా దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు సోలిపేట ప్రసాద్ రెడ్డి సకాలంలో స్పందించి బోరు స్టాటర్, బాక్స్, కేబుల్ వైరును అందించారు. బీసీ కాలనిలో బోరు మోటర్ ఏర్పాటు చేసి ప్రజలకు నీటి సమస్యను తీర్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ కమీటి అధ్యక్షుడు రెడ్డి బాల్ నర్సింలు, తీగల స్వామి గౌడ్, ఉపాధ్యక్షులు సిద్దిని పెద్ద రాజు, ఫిషర్మెన్ అధ్యక్షులు జంగి బిక్షపతి, మంతూరి స్కైలాబ్, జంగి దుబ్బ రాజయ్య, ఇలిటం ఎల్లం, కూష బిక్షపతి, పరుశురాములు, సిద్దిని రాజ మల్లయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**దుబ్బాక(అక్బర్‌పేటభూంపల్లి), సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** గ్రామల్లోని మన పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీఓ నరేందర్ రెడ్డి, గ్రామ పంచాయతి కార్యదర్శి హరీష్‌గౌడ్ అన్నారు. స్వచ్చత హి సేవా కార్యక్రమంలో భాగాంగ అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని పోతారెడ్డిపేట గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు అవగాహన కల్పిస్తు పలు కార్యక్రమాలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్చత హి సేవా కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామ ప్రజలు ఎప్పటికప్పుడు పరిసరా ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సునీత, ఆశా వర్కర్లు కవిత, శారద, అంగన్వాడి టీచర్లు చంద్రకళ, శారద, అనురాధ, వివోలు ఉర్మిళ,రాణి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## క్రీడా పోటీలు ప్రారంభం

**దుబ్బాక, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల స్థాయి టోర్నమెంట్ సెలక్షన్ దుబ్బాక మున్సిపల్ లచ్చపేట తెలంగాణ మోడల స్కూల్ పాఠశాలలో జ్యోతి ప్రజ్వలన చేసి కోకో, వాలీబాల్, కబడ్డీ ఆటలను మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనిత భూంరెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషనర్ చైర్మన్ బక్కి వెంకటయ్య కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడ రంగాలలో రాణించాలన్నారు. క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో గెలుపొంది గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నరు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రభుదాస్, తహసిల్దార్ వెంకటరెడ్డి, కౌన్సిలర్ బంగారయ్య, మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్, పాఠశాల సిబ్బంది, ఫిజికల్ డైరెక్టర్స్, పాల్గొన్నారు. ఆ తరువాత ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోమటిరెడ్డి రజినీకాంత్ రెడ్డి హజరై ఆటల పోటీల నిర్వహనకు మెమొంటోస్సలను అందించడంతో పాటు మండల స్థాయిలో రెండు రోజుల జరిగే ఆటల పోటీల క్రీడాకారులకు భోజన ఖర్చులు బరిస్తానని తెలిపారు.

## అక్బర్‌పేట భూంపల్లి ఎంఈఓగా అంజాగౌడ్

**దుబ్బాక, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** అక్బర్‌పేటభూంపల్లి ఎంఈఓగా అంజాగౌడ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎస్సి, ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంటయ్య హజరై ఎంఈఓ బాధ్యతను చేపట్టిన అంజాగౌడ్‌ని శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలో విద్యార్థులకు నాణ్యమైన విద్యాను అందించాలని కోరారు. విద్యాతో పాటుగా మౌళిక వసతులను అందుబాటులో ఉండేల కృషి చేయాలన్నారు. విద్యాలో మన మండలాన్ని జిల్లాలో ఆదర్శంగా తీర్చి దిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బుచ్చయ్య, ప్రాధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### ప్రతి వార్డుకు నిధులు మంజూరు చేయాలి

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్‌లో అభి వృద్దిపనులు చేపట్టేందుకు ప్రతివార్డుకు రూ.20 లక్షలు మంజూరు చేయించాలని కోరుతూ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ శుక్రవారం టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్‌ను కలిసి వినతిపత్రం అం దజేశారు.

# చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరం

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి**

**ములుగు, సెప్టెంబరు 27 (ప్రభాతవార్త):** విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమని, క్రీడలు శారీరకంగా, మానసికంగా దోహదం చేస్తామని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తునికిబొల్లారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడా ఉత్సవాలను క్రీడాజ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడల్లో విజేతలుగా నిలువడానికి క్రీడాకారులు వారి ప్రతిభను కనబరుస్తారని కానీ కొన్ని జట్లు మాత్రమే విజయం సాధిస్తాయని, ఓటమి చెందిన క్రీడాకారులు నిరాశపడకుండా మరోసారి గెలుపు కోసం పోరాడాలని అన్నారు. రెండు రోజుల పాటు జరిగే కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీల్లో మండలంలోని 14 పాఠశాలల నుండి 400 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొంటున్నారని మండల విద్యాధికారి వియభాస్కర్‌రెడ్డి తెలిపారు. అంతకు ముందు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో తునికిబొల్లారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, తునికిబొల్లారం పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్ రాంనర్సయ్య ఆధ్వర్యంలో మండలంలోని ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా అమర్నాథ్‌రావు వ్యవహరించగా కార్యక్రమ నిర్వహణకు సహకరించిన మండల పిఏసిఎస్ వైస్ చైర్మన్ నరేష్‌గౌడ్, జగదీశ్వర్‌రెడ్డి, మండల మాజీ పిఏసిఎస్ చైర్మన్ పోచిరెడ్డి, వీరారెడ్డి, మాజీ ఎంపిపి వైస్ చైర్మన్ దేవేందర్‌రెడ్డి, ఏకాంబర్‌రెడ్డి, అశోక్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీబుగ్గరామేశ్వర స్వామి దేవస్థానానికి ధర్మకర్తల కమిటీ ఏర్పాటుకు ఆహ్వానం

**షాబాద్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** శ్రీ బుగ్గరామేశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్తల కమిటీ ఏర్పాటుకు దేవాదాయ శాఖ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎండోమెంట్ అధికారి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఈ మేరకు ఓ ప్రకటనలో తెలిపారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ.... మండల పరిధిలోని కొమరబండ గ్రామంలో ఉన్న శ్రీబుగ్గరామేశ్వర స్వామి దేవస్థానంకు వచ్చే నెల అక్టోబర్ 16వ తేదిలోపు ఆసక్తి కలిగిన వారు దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో తమ దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు ఎండోమెంట్ అధికారి శ్రీనివాసులు ఫోన్ నెం.9396451009కు సంప్రదించాలన్నారు.

## రైతులు రుణాలను సకాలంలో చెల్లించాలి

**పెద్దేముల్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** రైతుల కష్ట సుఖాలలో పాలు పంచుకుంటానని, రెండు పర్యాయములు తట్టెపల్లి పీఏసీఎస్ చైర్మెన్‌గా కావడం తాను అదృష్టంగా భావిస్తున్నాని చైర్మెన్ పి.లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండలం తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘ ఆవరణలో నిర్వహించిన మహజనసభకు పి.లక్ష్మారెడ్డి హజరై మాట్లాడుతూ తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తేనే సంఘం అభివృద్దిసాధ్యమని అన్నారు. చిరువ్యాపారులు అభివృద్ధి చెందెందుకు సోసైటి ద్వారా రుణాలను ఇప్పించడం జరిగిందని అన్నారు. తట్టెపల్లి సోసైటిని అభివృద్ధి చేయడమే తమ ధ్యేయమని అన్నారు. వైస్ చైర్మెన్ అంజయ్య మాట్లాడుతూ రుణమాఫి కాని రైతుల పక్షాన పోరాడేందుకు తాము సిద్ధమేనని అన్నారు. సీఈఓ రాజ మౌళి, పాలకవర్గ సభ్యులు యం.నరేందర్, ఉప్పరి మల్లేశం, జే. హన్మంతు, ఎస్.మొగులప్ప, ఆర్.శంకర్, పి.శ్రీరామ్ రైతులు కొండపురం గోపాల్, అంజయ్య, సంజీవ్, బాల్‌రాజ్‌గౌడ్, మట్ట శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కళాశాలలో ప్రపంచ పర్యాటక దినోత్సవం

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో ఆధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. సమన్వయకర్త డాక్టర్ సి.వి పవన్ కుమార్, ఇంచార్జి ప్రిన్సిపల్ కృష్ణ, అధ్యాపకులు సురేష్, నరేందర్‌రెడ్డి ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. ద్వార ఇబ్రహీం పట్నం పరిసర పర్యాటక ప్రాంతాలను ప్రపంచానికి తెలియచేయాలని సూచించారు. డా॥ డి.వి రావు, డా॥ రకేష్, భవాని, నీలిమా, మాధవి, రవికుమార్, యువటూరిజం క్లబ్ విద్యార్థి సమన్వయ కర్త శివ కుమాలున్నారు.

## దేవర సినిమా విడుదలపై అభిమానుల సంబరాలు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 27) :** దేవర చిత్రం విడుదల సందర్భంగా స్థానిక రామకృష్ణ థియేటర్‌లో ఉదయం బెనిఫిట్ షోలో ఎన్టీఆర్ యువసేన అధ్యక్షులు పాలకొండ రజనీగౌడ్ ఆధ్వర్యంలో అభిమానులందరు సినిమా చూసి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఎన్టీఆర్ నటిస్తున్న 30వ సినిమా దేవర విడుదలైంది. ఎన్టీఆర్ చిత్రపటానికి కుంకుమ తిలకం దిద్ది గజమాలతో అలంకరించి పెద్దఎత్తున బాణాసంచా కాల్చారు. అందె రాజు, శ్రీధర్, వెంకట్, ఎన్టీఆర్ యువసేన కార్యవర్గం జి.రవి, కుడుముల బాల్‌రాజ్, అందె జంగరాజ్, సలీం,సత్యం, ఇస్నాతి కృష్ణ,బబ్లు, రామస్వామి, ఆంజనేయులు, బక్కనినరేష్, దేవా, వెంకట్, నర్సింగ్‌రావ్, చంటి, విజయ్, ఆరీఫ్, రాము, సురేష్, థియేటర్ యాజమాన్యం, అభిమానులు పాల్గొన్నారు.

## రాచకొండమైలారం పిఎసిఎస్‌కు బెస్ట్ రికవరీ అవార్డు

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్27,ప్రభాతవార్త:** రాచకొండమైలారం (దండుమైలారం) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి 2023-24కు ఏడాదిలో రుణాలను సరైన సమయంలో వసూలు చేసినందుకు గాను బెస్ట్‌రీకవరి అవార్డు లభించిందని సంఘం చైర్మన్ బిట్ల వెంకట్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం సంఘం సర్వసభ్య సమావేశం కార్యాలయ ఆవరణలో చైర్మన్ బిట్ల వెంకట్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా దుతూ.. సంఘం నుండి రైతులకు రూ.4కోట్ల పంట రుణాలు, రూ.1.5 కోట్లు దీర్గకాలిక రుణాలు రైతులకు అందించినట్లు చెప్పారు. సంఘంలో తీసు కున్న రుణాలు రైతులు సరైన సమయంలో చెల్లించి సంఘం అభివృద్ధికి తోడ్పాటనందియ్యాలని కోరారు. అదేవిదంగా ప్రభుత్వం సంఘా నికి మూడున్నార ఏకరాల భూమిని కేటాయించినట్లు ఆ భూమిలో ప్రజలకు ఉప యోగపడేలా ఓ ఫంక్షన్‌హాల్, గోదాం నిర్మించనున్నట్లు చెప్పారు. సహ కార సంఘం అభివృద్దికి సహకరిస్తున్న అధికారి సరస్వతికి ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. సంఘం డైరక్టర్లు నర్ర అయ్యప్ప రెడ్డి, గుండముని బాలరాజ్, మంచాల అంజమ్మ, సార్ల మైసయ్య, దొండ యాదిరెడ్డి, జిలకపల్లి ప్రభాకర్ రెడ్డి, బొడ్డు శ్రీకాంత్‌రెడ్డి, సెక్రెటరీ ధన్‌రాజ్, సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటా

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** ప్రజలకు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అందరికి అందుబాటులో ఉంటానని, ఎవ్వరు అదైర్యపడవద్దని బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మాజి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిఅన్నారు. శుక్రవవారం ఇబ్రహీంపట్నం పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. ప్రతి సోమవారం, శుక్రవారం పార్టీ కార్యలయంలో అందుబాటులో ఉంటానని తెలిపారు. దేవిదంగా పార్టీ నేతలతో పలు అంశాలపై చర్చించారు. సమావేశంలో ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు బుగ్గరాములు, మున్సిపాలిటీ అధ్యక్షులు అల్వాల వెంకట్‌రెడ్డి, నాయకులు అకుల యాదగిరి, క్యామ శంకర్ ఉన్నారు.

## నేడు శామీర్‌పేటకు రాష్ట్రపతి రాక

**శామీర్‌పేట, మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త**

శామీర్‌పేటలోని నల్సార్‌లా యూనివర్సిటీలో శనివారం జరుగనున్న 21వ స్నాతకోత్సవ కార్యక్రమానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ముఖ్య అది:తిగా విచ్చేస్తున్నందున మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండల కేంద్రంలోని శామీర్‌పేట నల్సార్ లా యూనివర్సిటీని ఆయన రాష్ట్రపతి 28న (శనివారం) రాక సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించారు. దీనికి సంబంధించి పోలీసు సెక్యూరిటీ వింగ్ ఉన్నతాధికారులు ఎస్పి రామకృష్ణ కూడ సందర్శించి ఏర్పా ట్లను పరిశీలించటం జరుగుతుంది. నల్సార్‌లా యూనివర్సిటీలో నిర్వహి స్తున్నట్లు ఏర్పాట్ల గురించి నల్సార్ వైస్‌చాన్సలర్ శ్రీకృష్ణదేవరావును కలెక్టర్ గౌతమ్ అడిగి తెలుసుకున్నారు. నల్సార్ స్నాతకోత్సవ కార్యక్రమం ఆడిటో రియంలో నిర్వహిస్తున్నందున సిట్టింగ్, లైటింగ్‌ను,పిఏ సిస్టమ్‌ను, డయా స్‌ను, భద్రత ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. అదే విధంగ రోడ్డు మర మ్మతు పనులు, రెడ్‌కార్పెట్స్, నిరంతర విద్యుత్ సరఫరా, పుష్పలంకరణ, వైద్య శిబిరాలు ఏర్పాటు, అంబులెన్స్, మొబైల్ టాయిలెట్స్, పాసులు, సంబంధిత శాఖల అధికారులు చేస్తున్న పనులను కలెక్టర్ పరిశీలించారు. ఏర్పాట్లలో అవసరమైన వాటిలో చేర్పులు, మార్పులు కలెక్టర్ తెలియజేశారు. కలెక్టర్ వెంట కీసర ఆర్డీఓ ఉపేందర్‌రెడ్డి, శామీర్‌పేట మండల తహసీల్దార్ యాదగిరిరెడ్డి, సంబంధిత వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. శామీర్‌పే టలోని నల్సార్‌కు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ విచ్చేస్తున్నందున జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. నల్సార్‌లో జరిగే స్నాతకోత్సవ కార్యక్రమానికి రాష్ట్రపతితో పాటు రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్‌వర్మ, సిఎం రేవంత్‌రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పిఎస్ నర్సింహ్మా, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి,నల్సార్ చాన్సలర్ జస్టిస్ అలోక్ అరాదే, పలువురు ప్రముఖులు కూడ పాల్గొంటున్నట్లు నల్సార్ వైస్‌చాన్సలర్ శ్రీకృ ష్ణదేవరావు పేర్కొన్నారు. ఈ స్నాతకోత్సవ కార్యక్రమంలో 57మంది విజేత విద్యార్థులకు బంగారు పతకాలు, 592మంది న్యాయ విద్యార్థులకు, పలువురికి డిగ్రీ పట్టాలను ప్రధానం చేయనున్నారు. రాష్ట్రపతి రాక సందర్భంగ శామీర్‌పేట రాజీవ్‌రహదారిన, నల్సార్ రోడ్డులో అన్ని ఏర్పాట్లను సిద్దం చేస్తున్నారు. జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. పోలీస్ సెక్యూరిటింగ్ వింగ్ ఎస్‌పి రామకృష్ణ, మేడ్చల్ జోన్ డిసిపి కోటిరెడ్డిల ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.

## పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు

**షాబాద్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** దేశ ప్రగతి బీజేపీతోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తిర్మలాపూర్, మక్తగూడ, నాగర్‌గూడ, దేవునిగడ్డ గ్రామాల్లో పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, పీసరి సతీష్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, ఓబీసీ జిల్లా కార్యదర్శి మాణయ్య, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మహేందర్‌లతో కలిసి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ... పేదలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేవిధంగా చూడాలన్నారు. బీజేవైఎం మండల అధ్యక్షులు మహేష్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు రవిగౌడ్, దళిత మోర్చా అధ్యక్షుడు మహేందర్, నాయకులు విజయ్, రవిచారి, రాజు, సతీష్, సురేష్, సుమన్, విఠలయ్య,ఆశోక్, ఆయా గ్రామాల గ్రామస్థులు ఉన్నారు.

## మహిళలపై అఘాయిత్యాలు అరికట్టాలి

**ఘట్‌కేసర్, సెప్టెంబరు27, ప్రభాతవార్త:** రాజ్యాంగబద్దంగా మహిళలకు ఉన్న హక్కులు, చట్టాల సాధనకు మహిళలు ఐక్యం కావాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఎన్.సృజన పిలుపునిచ్చారు. ఘట్‌కేసర్‌లో శుక్రవా రం జరిగిన అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) మం డల 3వ మహాసభలో ఆమె పాల్గొని జెండాను ఎగురవేశారు. మండల అధ్యక్షురాలు జి.నాగమణి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సృజన మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న హింసకు దాడులకు వ్యతిరేకంగా ఐద్వా పోరాటాలు చేస్తుందన్నారు. సీఐటీయూ మండల కార్యదర్శి ఎన్.సబిత మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు చేయాలని పోరాటం చేస్తామని తెలిపారు. బిజెపి పాలిత రాష్ట్రం మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించారని ఇలాంటి ఘటనలు పౌరసమాజం సహించకూడదన్నారు.

### ఐద్వా మండల కమిటీ ఎన్నిక

ఘట్‌కేసర్‌మండల అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) అధ్యక్షురాలిగా జి.నాగమణి, కార్యదర్శిగా సిహెచ్.అరుణ, కోశాధికారిగా అనసూర్య, ఉపాధ్యక్షురాలిగా సునీత, సహాయ కార్యదర్శిగా కె.అలివేల, సభ్యులుగా జీవాని, సరళ, రాజ్యలక్ష్మి, స్వరాజ్యం, రేణుక, గౌరీ 11 మందితో కమిటీని ఎన్నుకున్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

**మేడ్చల్, సెప్టెంబరు 27. ప్రభాతవార్త :** గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాల యంలో శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూ జీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి మున్సిపల్ పాలక వర్గ సభ్యు లు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ము న్సిపల్ చైర్మన్ లక్ష్మి శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సి లర్లు జైపాల్‌రెడ్డి, మల్లికార్జున్ ముదిరా జ్, బాల్‌రాజ్, శ్రీనివాస్ యాదవ్, హేమంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్, కోఆప్షన్ సభ్యుడు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సఫాయి కార్మికుల ఆరోగ్యం సంరక్షణ కోసం వైద్య శిబిరం

**కొత్తూర్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** మున్సిపల్ కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టిందని మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ అన్నారు. శుక్రవారం కొత్తూర్ మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్య దేవేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... కార్మికుల ఆరోగ్య సంరక్షణకు మున్సిపల్ అధికారులు కట్టుబడి ఉన్నారని తెలిపారు. ముఖ్యంగా సఫాయి, మున్సిపల్ కార్మికుల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక శ్రద్ధ అవసరమని, వారికి ఆరోగ్య సేవలు అందించడం ఎంతో ముఖ్యమన్నారు. వైద్య శిబిరం ద్వారా కార్మికులు తమ ఆరోగ్య పరిస్థితిని నిర్ధారించుకుని ఏవైన ఆరోగ్య సమస్యలు ఉంటే వాటి సమయానికే తగిన చికిత్స పొందాలని సూచించారు. అదనంగా ప్రజలు కూడా వివిధ వ్యాధుల గురించి అవగాహన కలిగి ఉండటం ఎంతగానో అవసరమన్నారు. ఈ తరహా వైద్య శిబిరాలు క్రమం తప్పకుండా నిర్వ హించడానికి మున్సిపాలిటి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించిందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ బాలాజి, డాక్టర్ హరికృష్ణ, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ టి.శ్రీనివాస్, మున్సిపల్ మేనేజర్ రాజు, ఉదయ్, డా.ఝాన్సీ, ల్యాబ్ టెక్నిషియన్ శివశంకర్, సూపర్‌వైజర్ అనసూయ, ఏఎన్ఎంలు సుమిత్ర, సులోచన, మున్సిపల్ వార్డు ఆఫీసర్, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది, ఆశావర్కర్లు, ఆస్పత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## స్వచ్ఛత హి సేవపై అవగాహనకు బైక్ ర్యాలీ

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** చారం మున్సిపల్‌లో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీలో మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. బైక్ ర్యాలీని జోడిమెట్ల చౌరస్తా నుండి అన్నోజిగూడ నారపల్లి వరకు నిర్వహించారు. పరిశుభ్రతపై ప్రతి ఒక్కరు అవగాహన కల్గియుండాలని అన్నారు. తమ ఇంటితో పాటు పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండే విధంగా తమ వంతు తోడ్పటునందించాలని అన్నారు. బైక్ ర్యాలీలో చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్ సుర్వీ రవీందర్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు ఎండీ. అక్రం అలీ, నాయకులు ఆకిటి బాల్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వాణి మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జెఎసి చైర్మన్‌గా వెంకటయ్య ఏకగ్రీవ ఎన్నిక

**పూడూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** పూడూరు మండల కేంద్రం సమీపంలోని దామగుండం అడవి పరిరక్షణ జెఏసి చైర్మన్‌గా దేవనోనిగూడ వెంకటయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వికారాబాద్ జిల్లా పూడూరు మండలం దామగుండం అడవి పరిరక్షణకోసం శుక్ర వారం శ్రీరామలింగేశ్వరాలయం ఆవరణలో వివిధ రాజకీయపార్టీలు ,ప్రజా సంఘాల అద్వర్యంలో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జెఏసి చైర్మన్‌గా వెంకటయ్య,గౌరవ అధ్యక్షులుగా విజయ్ ఆర్యా క్షత్రీయ,మాజీ ఎంపిపి మల్లేశం, సునందబుగ్గన్న యాదవ్,విజయ లక్ష్మి పండిత్‌లను ఎన్నుకున్నారు.కో ఆర్డినేటర్లుగా మంచన్‌పల్లి సత్యయ్య, మాజీ సర్పంచ్ లక్ష్మయ్య,రామన్న మాదిగ,ఎరాన్‌పల్లి శ్రీనివాస్,బస్వ శ్రీనివాస్‌గౌడ్, వెంకట్‌రెడ్డి,బుచ్చన్న,పీర్ మహ్మద్,గీతా మహేందర్, డాక్టర్ వెంకటేశ్వర్లు, కేశవులు మంచన్‌పల్లి ఆనంద్,మల్లేష్, జంగయ్య, పూడూరు సుభాష్, యాదగిరి, రవినాయక్, శ్రీనివాస్, సత్యంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ దామగుండం అడవి పరిరక్షణకోసం కమిటీ సభ్యులతోపాటు వివిధ రాజకీయ పార్టీలతో కలిసి పనిచేసేందుకు కృషిచేస్తానని వివరించారు.

## మహిళా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**చౌడాపూర్ సెప్టెంబరు27,ప్రభాతవార్త :** చౌడాపూర్ మండల పరిధిలోని మరికల్ గ్రామంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్ అధ్యక్షతన,మరికల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వం అందిస్తున్న మహాలక్ష్మి పథకం లబ్దిదారులకు గ్యాస్ సబ్సిడీ పత్రాలు అందజేశారు.వారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కృషి చేస్తుందని ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలలో భాగంగా మహాలక్ష్మి పథకం కింద 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లు అందజేయడం సంతోషకరమని,ఇప్పటికే ఉచిత కరెంట్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రెండు లక్షల రుణమాఫీ,ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని అతి త్వరలోనే అర్హులకు డిజిటల్ రేషన్ కార్డులు ఇచ్చేందుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నరసింహా రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, మండల పిఏసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోపాల్ నాయక్, మాజీ ఎంపిటిసి సత్యకుమార్,గ్రామకమిటీ అధ్యక్షుడు శివ కుమార్, నరేందర్, కృష్ణాజి, కృష్ణ చారి,శేఖర్,రాజు గౌడ్,నర్సిములు, నాయకులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో సేవలను సద్వినియోగం చేసుకోండి

**ఆమనగల్లు, సెప్టెంబర్27, ప్రభాతవార్త:** రైతుల సంక్షేమమే ధ్యేయంగా సింగిల్ విండో సేవలందిస్తుందని డీసీసీబీ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త అన్నారు. రైతన్నలకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, రుణాలు అందిస్తూ వ్యవసాయరంగాభివృద్దికి తోడ్పాటునందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం ఆమనగల్లు పట్టణంలోని సింగిల్ విండో కార్యాలయం చైర్మన్ ఛాంబర్‌లో మహాజన సభ సమావేశం నిర్వహించారు. సమావేశానికి సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్తతోపాటు పాలకవర్గం పాల్గొని పలు అంశాలపై చర్చించారు. వరిధాన్యంకు గిట్టుబాటు ధర అందించేందుకు సింగిల్ విండో ఆధ్వర్యంలో వచ్చే అక్టోబర్ మాసంలో కొను గోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని, క్వింటాలుకు రూ. 2320 మద్దతు ధర ఉంటుందని ఆయన వివరించారు. అలాగే సన్నరకం వడ్ల ప్రోత్సాహం క్రింద రూ.500 అదనంగా అందివనున్నట్లు ఆయన తెలిపారు. వ్యవసాయ భూమి కల్గిన యజమానులకు ఐటీ రిటర్న్ లేకుండా విదేశీ రూ. 40 లక్షల వరకు విద్య, రూ. 10లక్షల గృహ రుణాలను డీసీసీబీ ద్వారా అందిస్తున్నట్లు గంప వెంకటేశ్‌గుప్త వివరించారు. ఆమనగల్లు, కడ్తాల మండలాల పరిధిలో 388 మంది రైతులు రుణమాఫీ పథకంకు ఎంపి కయ్యారని, అందులో 215 మంది రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ లబ్ది పొందారని అన్నారు. మిగతా 173 మంది రైతులకు త్వరలోనే రుణ మాఫీకానున్నదని ఆయన చెప్పారు. సింగిల్ విండో ద్వారా అందుతున్న సేవలను రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలని గంప వెంకటేశ్‌గుప్త కోరరు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ దోనాదుల సత్యం, సభ్యులు జోగు వీరయ్య, శ్రీపాల్, వెంక టయ్య, సేవ్య, దోల్య, చేగూరి వెంకటేశ్, గడిగె చెన్న మ్మ, ఎనమల జంగమ్మ, డీసీసీబీ మేనేజర్ గోపాల్, సీఈఓ గోరటి దేవేందర్, సిబ్బంది అల్లాజీ, పద్మాకర్‌రెడ్డి, నరసింహ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

**షాబాద్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంఈవో లక్ష్మణ్, ఎల్గొండగూడ మాజీ సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎల్గొండగూడ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికి అంకిత ఫౌండేషన్ ద్వారా పరిగి మాజీ జడ్పీటీసీ చంద్రయ్య స్కూల్ బ్యాగులు, యోగా మ్యాట్లు, చెప్పులు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని, ప్రభుత్వ పాఠ శాలలను పరిక్షించి పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉపా ధ్యాయులు తమవంతు కృషి చేయాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో అయితే ఇంటర్, డిగ్రీచదివిన వారేపాఠాలు బోధిస్తారని,ప్రభుత్వ పాఠశాలల్లో అయితే బీఈడీ చదివిన వారు బోధిస్తారన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరు లుగా తీర్చిదిద్ది సమాజానికి అందించే బాధ్యత ఉపాధ్యా యులపైనే ఉంద న్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అటు ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచిపేరు ప్రతిష్టలు తీసు కురా వాల న్నారు. ఇంత గొప్ప మనసున్న దాత మాజీ జడ్పీటీసీ చంద్రయ్యకు కృ తజ్ఞతలు తెలిపారు. గ్రామస్థులు ఆంజనేయులుగౌడ్, రవీందర్‌రెడ్డి, ప్రధా నోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాలకు శ్రీనివాస్‌రెడ్డిని ఎలా పిలుస్తారు?

**దుబ్బాక, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పేదలకు అందించాలన మంచి ఉద్దేశంతో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అధికారికంగా జిల్లా మంత్రి, అధికారులతో కలసి లబ్ధిదారులకు చెక్కులు అందించాలనే లక్ష్యంతో కార్యక్రమాన్ని నిర్వహించగా ప్రోటో కాల్ ఉల్లంఘించి ఎమ్మెల్యే ఎలక్షన్‌లో కనిస డిపాజిట్ రాని చెరుకు శ్రీనివాస్ రెడ్డి స్టేజీపైకి వచ్చి అధికారికంగా జరిగే కార్యాక్రమాన్ని అబాసు పాలు చేశారని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రవి ఆరోపించారు. శుక్రవారం అక్బర్‌పేటభూంపల్లి మండల పరిధిలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి ప్రోటోకాల్‌నే చెరుకు శ్రీనివాస్ రెడ్డిని ప్రభుత్వ కార్యక్రమానికి మంత్రి కొండ సురేఖ ఆహ్వానించడం సరికాదన్నారు. చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రోటో కాల్‌ని ఉల్లంఘించి లబ్దిదారులను ఇబ్బందులకు గురి చేశారు అని ఆరోపించారు. సభ అధ్యక్షుడు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పలు మార్లు ప్రోటో కాల్ ఉన్న



మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

వ్యక్తులు అధికారికంగా జరుగుతున్న కార్యక్రమం స్టేజ్‌పై నుండి దిగమని మంత్రి ఎదుట కోరగా బిఆర్ఎస్ కార్యకర్తలను రెచ్చగొట్టలనే చెడు ఉద్దేశ్యంతో ప్రజలను తప్పుతొవ్వ పట్టించాలనే దురుద్దుశంతోనే స్టేజ్‌పైకి అచ్చారన్నారు. ఎలాంటి అర్హత లేని చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ కార్యక్రమాలు చేపడితే సహించ బోమాని, గ్రామాల్లో ఎక్కడి కక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు అధికారం అడ్డుపెట్టుకుని కక్షసాధింపు చర్యలు చేపడుతున్నారన్నారు. కక్షసాధిపు చర్యలకు బిఆర్ఎస్ నాయకులు గాని కార్యకర్తలు భయపడరని తెలిపారు. మంత్రి కొండ సురేఖ ఆధ్వర్యంలో ప్రోటో కాల్ ఉల్లంఘన సిగ్గుచేటన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అరాచక పాలన సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్, టెకులపల్లి మల్లా రెడ్డి, పోతనక రాజయ్య, బోయా శ్రీనివాస్, చింతల కృష్ణ, పాపని సురేష్ గౌడ్, పుదరి మల్లెశం, బండారి స్వామి గౌడ్, మర్షరాములు, జీడిపల్లి సురేష్, జిడిపల్లి కిషన్, జిడిపల్లి శ్రీనివాస్, పోతుగంటి మురళి గౌడ్, సంద సిద్దిరాములు, శంకర్, నాయకులు పాల్గొన్నారు.


పట్టణ కేంద్రంలో ర్యాలీ దృశ్యం

## స్వచ్ఛత హి సేవాలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

**హుస్నాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** స్వచ్ఛతహి సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాలల్లో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైకిళ్లపై పాఠశాల నుండి గాంధీ చౌరస్తా వరకు స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలు పరిశుభ్రత పాటించాలన్నారు. చెత్తను ఇండ్లలోనే వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్, కౌన్సిలర్‌లు దొడ్డి శ్రీనివాస్, బొజ్జ హరీష్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలలో మెరుగైన సౌకర్యాల కల్పనలో ముందుండాలి

### ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ

**బెజ్జంకి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు విద్యతో పాటు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో ముందుండాలని ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ, ఆదర్శ పాఠశాలలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆదర్శ పాఠశాలలో భోజనశాల నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. అనంతరం కస్తూర్బాగాంధీ పాఠశాలలో ఇటీవల చేపట్టిన అదనపు తరగతి గుదల నిర్మాణలను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆదర్శపాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం తన స్వంత ఖర్చులతో 5 సిలిండర్లు, ఒక పెద్ద స్టౌవ్‌ను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఖలీద్ శరీన్, శ్వేత, ఎఎంసి చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి పార్టీ నాయకులు ఒగ్గు దామోదర్, ముక్కిస రత్నాకర్‌రెడ్డి, గూడెల్లి శ్రీకాంత్, బైరీ సంతోష్, లింగాల శ్రీనివాస్, పులి సంతోష్‌గౌడ్, మచ్చ కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకతను గుర్తించాలి


శిక్షణ ఇచ్చిన రిసోర్స్ పర్సన్‌లను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** విద్యార్థులో దాగి ఉన్న సృజనాత్మకతను బయటకు తీసుకరావడం కోసం ప్రయోగాత్మక విద్య దోహపడుతుందని విద్యాశాఖ జిల్లా క్వాలటీ కో-ఆర్డినేటర్ బేతి భాస్కర్ అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బాలుర పాఠశాలలో సైన్స్ అకాడమీ టెక్ మహీంద్రా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రాథమిక ఉపాధ్యాయులకు పరిసరాల విజ్ఞానంపై 5 రోజుల శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ కాలంలో నేర్చుకున్న అంశాలను విద్యార్థులకు చేరవేసి వారిలో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించాలని సూచించారు. సిద్దిపేట అర్బన్ ఎంఈవో రాజ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సైన్సు పట్ల అవగాహన పెంపొందించాలన్నారు. సమాజం, పరిసరాల పట్ల భాద్యతాయుతంగా వ్యవహరించేలా తయారవుతారని తెలిపారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం విజయ్, కో-ఆర్డినేటర్‌లు పి.వి.సత్య కుమార్, గోవర్ధన్,పి.శ్రీనివాస్, సత్యనారాయణ, రాజనరేందర్, ప్రవీణ్, బాలభాస్కర్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు మాట్లాడారు.జిల్లాలో ఎంపిక చేసిన 40 మంద ఉపాధ్యాయులు శిక్షణలో పాల్గొన్నారు. రిసోర్స్ పర్సన్‌లుగా సైన్స్ అకాడమీ హైదారాబాద్ ప్రతినిధులు డా॥ఎస్‌ఎల్ రేవతి, ఎండి. అమీర్ అలీలు వ్యవహారించారు. శిక్షణ ఇచ్చిన రిసోర్స్ పర్సన్‌లను ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సత్కరించారు.

## కబడ్డీలో ప్రతిభ చూపిన అక్కారం విద్యార్థులు


విద్యార్థులకు బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

**గజ్వేల్ టౌన్, సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలోని సాయి జిడిఆర్ పాఠశాలలో జరిగిన మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడల్లో బాలుర జూనియర్స్ విభాగం కబడ్డీలో అక్కారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభను చూపించారు. పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు లేనప్పటికీ క్రీడల్లో ద్వితీయ స్థానంలో నిలువగా ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు కరీమొద్దీన్, పిఆర్‌టియు అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, అక్కారం పాఠశాల ఉపాధ్యాయులు నాగరాజు, దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

### ఎంఈవోను సన్మానించిన ఎస్టీయూ, డిటిఎఫ్ నేతలు

**బెజ్జంకి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** ఎంఈవోగా బాధ్యతలు స్వీకరించిన ఎం.మహతిలక్ష్మీని శుక్రవారం ఎస్టీయూ, డిటిఎఫ్ సంఘాల నాయకులు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఈవో మహతిలక్ష్మీ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి మండలంలోని ఉపాధ్యాయులు కలిసి కట్టుగా పని చేయాలన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ప్రతి ఉపాధ్యాయునిపై ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు వడ్లకొండ శ్రీనివాస్, బి.వెంకటప్రవీణ్‌కుమార్, నారోజు శంకరాచారి, రామంచ రవీందర్ తదితరులు ఉన్నారు.

## ప్రజలు మూఢ నమ్మకాలు వీడాలి : ఎస్ఐ

**అక్కన్నపేట, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** మానవ తప్పిదాల వల్లే సైబర్ నేరాలు జరుగుతున్నాయని ఎస్ఐ విజయ్‌భాస్కర్ అన్నారు. శుక్రవారం అక్కన్నపేట మండలం కట్కూర్ గ్రామంలో పోలీస్ కళాబృందం వారు కనువిప్పు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలు మూఢ నమ్మకాలు, సైబర్ నేరాలతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణ, మాతక ద్రవ్యాలు, నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా యువత, మహిళలు వారికి ఉన్న చట్టాలు, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, సామాజిక మాద్యమాలు వాటి ప్రభావం, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, మహిళా రక్షణ,సెల్ఫ్ డిఫెన్స్, విద్యార్థి చట్టాలు, గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్, గంజాయి, సీసీ కెమెరాల వినియోగం, ఈవిటీజింగ్, నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు. నేటి యువత మత్తుకు అలవాటు పడి వారి జీవితాలు పాడు చేసుకుంటున్నారన్నారు. మారకద్రవ్యాలకు, సామాజిక మాద్యమాలకు ప్రజలు దూరంగా ఉండాలన్నాలన్నారు.సమాజంలో జరుగుతున్న కొన్ని ఆవాంచనీయ సంఘటనలు వివరిస్తూ వారికి విధించే శిక్షలు తెలియజేశారు. ముఖ్యంగా మహిళలు,బాలికల అభద్రతాబావినికి లోనవవద్దని, ఎలాంటి సమస్య వచ్చినా ఎదిరించి నిలుచోవాలన్నారు. వారికి ఎవరి వల్ల ఇబ్బందులు కలిగిన సందర్భంలో వారు ఏవిదంగా వ్యవహరించాలో తెలిపారు.తనతో కాదు అనుకున్నప్పుడు 100లాంటి ఎమర్జెన్సీ నంబర్‌కు సంప్రదించవచ్చున్నారు.అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని,గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే వారికి స్పందించవద్దన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం సభ్యులుపాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు


జగదేవ్‌పూర్‌లో కొండా లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం


హుస్నాబాద్‌లో కొండా లక్ష్మణ్ బాపుజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం


గజ్వేల్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్/గజ్వేల్ టౌన్/జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త):**

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ మూడు తరాల ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించి తెలంగాణ ప్రజల గుండెల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్న మహోన్నతమైన వ్యక్తి కొండా లక్ష్మణ్‌బాపూజీ అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, కమిషనర్ గోల్కొండ నర్సయ్య, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, శీర్ల శ్యామల మల్లేష్‌యాదవ్, బొగ్గుల చందు, కో-ఆప్షన్‌సభ్యులు ఇస్మాయిల్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీందర్ పాల్గొన్నారు.

### నేటితరం యువతకు స్ఫూర్తిదాయకం

**-వంటేరు ప్రతాప్‌రెడ్డి**

నేటితరం యువతకు కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం స్ఫూర్తిదాయకమని బిఆర్‌ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి కృషిచేసిన మహానేత కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి. రాజమౌళి, ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాజారాం, యువజన సంఘం అధ్య క్షుడు ప్రేమ్‌కుమార్, కోశాధికారి గుండు మల్లేశం, నేత నాగరాజు, తలకొక్కుల దుర్గాప్రసాద్, గాడిపల్లి శ్రీనివాస్, తుమ్మ శ్రీనివాస్, తుమ్మ నర్సింలు పాల్గొన్నారు.

**జగదేవ్‌పూర్‌లో...**

మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ బి.యాదగిరి ఆధ్వర్యంలో శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎన్నో పోరాటాలు చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఎండి.ఖాజామొహినొద్దీన్, సూపరిండెంట్ ఆంజనేయులు, సీనియర్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ సాయితేజ, ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు సిహెచ్.కృష్ణ, బి.ఎల్లయ్య, లక్ష్మి, ఈజిఎస్ సిబ్బంది నాగ రాజు, ఆఫీస్ సబాడినేట్స్ ఇమ్రాన్, ఆమెద్ పాల్గొన్నారు.

**హుస్నాబాద్‌లో...**

**హుస్నాబాద్ టౌన్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :**

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం స్వాతంత్ర్య సమరయోదుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నేటి యువత ఆయన ఆశయసాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కమిషనర్ మల్లిఖార్జున్, కౌన్సిలర్లు స్వర్ణలత, పద్మ, రవి, దొడ్డి శ్రీనివాస్, వల్లపు రాజు, కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, ఎండి అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

**బిసి సంఘాలు, బిఎస్పీ ఆధ్వర్యంలో...**

హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్‌చౌరస్తాలో కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలను బిసి సంఘాలతో పాటు బిఎస్పి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నాయకులు,బిఎస్పి నియోజకవర్గ ఇంచార్జీ పచ్చిమట్ల రవిందర్‌గౌడ్, వెంకన్న, సమయ్య, శంకర్, రాజు, రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ బాలికల కళాశాలలో...**

కొండా లక్ష్మన్ బాపూజీ జయంతి వేడుకలను పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ కందుల శోభాదేవి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కరుణాకర్, అధ్యా పకులు రవిందర్, నిర్మలదేవి, లక్ష్మ, సంపత్, కవిత, రాజేంద్రప్రసాద్, కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు బదిలీతో విద్యార్థుల కంటతడి

### -మండల, జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ప్రశంసలు

**జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త):** అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయుల్లో ఒక్కడిగా నిలిచిన వెలుగు నరేందర్ 11 సంవత్సరాల నుండి ఒకే పాఠశాలలో విద్యాబోధన చేస్తూ పాఠశాల విద్యార్థులకు ఆప్తునిగా, విద్యార్థులు మెచ్చిన గురువుగా ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయునిగా అందరి ప్రశంసలు అందుకున్న ఆయన బదిలీపై వెళ్తుండడంతో విద్యార్థులు కంటతడి పెట్టి కన్నీరు మున్నీరయ్యారు. ఎంతో ఆప్యాయంగా ప్రేమాభిమానాలు చూపుతూ విద్యాబుద్దులు నేర్పిన గురువు బదిలీపై వెళ్లడం విద్యార్థులు జీర్ణించుకోలేకపోయారు. సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్‌లోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో 11 సంవత్సరాల నుండి విధులు నిర్వర్తించిన నరేందర్‌కు శుక్రవారం పాఠశాలలో వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జగదేవ్‌పూర్ మండలకేంద్రంలో తెలంగాణ మోడల్ స్కూల్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయగా అప్పట్లో కొత్తగా ఉపాధ్యాయ ఉద్యోగం పొందిన నరేందర్ మోడల్‌స్కూల్‌లో చేరినట్లు తెలిపారు. అప్పటి నుండి విద్యార్థులకు విద్యతోపాటు ఆట పాటలు, క్రీడా నైపుణ్యం పెంపొందే విధంగా తీర్చిదిద్దడమే కాకుండా ఎన్నో సామాజిక కార్యక్రమాలలో పాల్గొన్న వ్యక్తి నరేందర్ అన్నారు. మండల, జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ప్రభుత్వం నుండి గుర్తించబడి ప్రభుత్వ పాఠశాల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని గుర్తింపు తెచ్చిన ఉపాధ్యాయునిగా అందరి మన్ననలు అందుకున్నారని తెలిపారు.1 1 సంవత్సరాల నుండి ఒకే పాఠశాలలో విద్యాబోధన చేయడంతో విద్యార్థుల గుండెల్లో ఆప్తుడిగా నిలిచారని, అలాంటి ఉపాధ్యాయుడు పాఠశాలను విడిచివెళ్తుండడంతో విద్యార్థులు అంతా ఒకేసారి కంటతడి పెట్టి ప్రేమాభిమానాలను చూపించడం జరిగిందన్నారు.

### ఆత్మహత్య చేసుకున్న పున్నస్వామి కుటుంబానికి చేయూత

**రామాయంపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** మండలంలోని సుతార్‌పల్లి గ్రామంలో 15 రోజుల కింద పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు పున్న స్వామి కుటుంబాన్ని డాక్టర్ శ్రీనివాస్ నాయక్ పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సురేష్ నాయక్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాలు

**రామాయంపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :**

రామాయంపేట మండల కేంద్రంలోని సిద్దిపేట రోడ్డు చౌరస్తాలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి ఉత్సవాలు ఘనంగా స్థానిక పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు మ్యాకల జయరాములు, రామాయంపేట మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు మద్దెల రమేష్ బాపూజీ ఫోటోకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు ఎం.వి. మోహన్, కర్రె నరేందర్, రాజమౌళి, స్వామి, రామాంజనేయులు, వల్లకాటి రామచంద్రం, రాము, బల్ల సుధాకర్, మాజీ అధ్యక్షుడు మద్దెల సత్యనారాయణ, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు మెట్టు గంగారం, సుంకోజి దామోదర్, శంకర్‌గౌడ్, గణేష్, చింతల శేఖర్, చింతల స్వామి, గద్దె గోపి, పోచమ్మల శ్రీను, నవాత్ రాజేంద్రప్రసాద్, రెడ్డమైన నరేష్, బీసీ కుల సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం


విద్యార్థినీల నృత్య ప్రదర్శన

## కళా ఉత్సవ్ మండల స్థాయి పోటీలు

**పెద్దశంకరంపేట, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం కళా ఉత్సవ్ మండల స్థాయి పోటీలను నిర్వహించారు. 8-12వ తరగతి విద్యార్థులకు సాంప్రదాయ, శాస్త్రీయ, జానపదాల్లో పాటలు, నృత్యాలతో సింగిల్, గ్రూపు విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను మండల వద్యాధికారి వెంకటేశం, హెచ్‌ఎం రాజేశ్వర్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.

### ఉపాధ్యాయుల హేతుబద్దీకరణ జీవోను ఉపసంహరించుకోవాలి

**-టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంగయ్య**


టీపీటీఎఫ్ సభ్యత్వ నమోదు దృశ్యం

**కొల్చారం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** కొల్చారం మండల పరిధిలోని రాంపూర్, కిష్టాపూర్, అప్పాజిపల్లి, పోతంశెట్టిపల్లి చౌరస్తా, సీతారాం తండా, ఎనగండ్ల తదితర పాఠశాలల్లో శుక్రవారం టీపీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించి హేతుబద్దీకరణ జీవోనే వెంటనే ఉపసంహరించుకోవాలని, ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సంగయ్య డిమాండ్ చేశారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను ప్రైవేట పరం చేసే కుట్రలో భాగంగానే ప్రభుత్వం జీవో 25 ను విడుదల చేసిందన్నారు. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కన్వీనర్ యాదగిరి, రాష్ట్ర కౌన్సిలర్ సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి నజీరుద్దీన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**రామచంద్రాపురం, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని విద్యుత్ నగర్ కాలనీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఈనెల 28న మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ అధికారులు తెలిపారు. ఉదయం 10.3 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటలవరకు పాత ఎంఐజి, విద్యుత్‌నగర్, తెల్లాపూర్,ఇంద్రానగర్, అంబేద్కర్ కాలనీ, కొమరం భీమ్‌కాలనీ, అన్నమయ్య ఎంక్లావ్, మ్యాక్ సొసైటీ కాలనీ,మైఫెవరేట్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు విద్యుత్ అధికారులకు తమ వంతు సహకారం అందించాలని వినతి చేశారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల ఫోరం సదస్సు

**రామాయంపేట మున్సిపాలిటీ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** ఈనెల 28 శనివారం(నేడు) విద్యుత్ వినియోగదారుల ఫోరం సదస్సు ను నిర్వహిస్తున్నట్టు డీఈ రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. తూప్రాన్ విద్యుత్ డివిజన్ కార్యాలయం వద్ద ఈ సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. తూప్రాన్ డివిజన్ పరిధిలోని తూప్రాన్, కాళ్లకల్, శివ్వంపేట, వెల్దుర్తి, మాసాయిపేట, చేగుంట, నార్సింగి, రామాయంపేట, నిజాంపేట సెక్షన్లకు సంబంధించిన విద్యుత్ వినియోగదారులు హాజరై తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చని సూచించారు. అందుకు విద్యుత్ బిల్, ఆధార్ కార్డుతో హాజరుకావాలన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు న్యాయం చేయాలి

### టిబిఎన్‌ఆర్‌కెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం


టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :**

కార్మిక మంత్రిత్వశాఖను పటిష్టం చేయడంతో పాటు మంత్రిని నియమించి భవన నిర్మాణ కార్మికులకు నాయ్యం చేయాలని తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దరిపల్లి చంద్రం కోరారు. శుక్రవారం తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం ఆధ్వర్యంలో హైదారాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 60 లక్షల మంది కార్మికులు ఉన్నారని కేవలం 30 లక్షల మందికి మాత్రమే గుర్తింపు కార్డులు ఉన్నాయని మిగితా అర్హులైన కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. కార్మిక చట్టం అమల్లోకి 15 యేండ్లు గడిచిపోతున్న నేటికి కార్మికులకు న్యాయం జరగడం లేదని న్యాయం చేసేలా సిఎం దృష్టికి తీసుకెళ్లాలని మహేష్‌కుమార్‌గౌడ్‌కు విన్నవించినట్లు తెలిపారు. భవన నిర్మాణ సంఘాల కార్మికులు ఎలాంటి ప్రమాదాలు జరిగిన లెక్కచేయకుండా పపంచాన్ని నిర్మించడంలో అకాశాన్ని తాకేస్థాయిలో భవనాలను నిర్మిస్తున్నారని తెలిపారు.కార్మికుడు ప్రమాదావశాత్తు మరణిస్తే అంత్యక్రియల నిమిత్తం రూ. 50 వేలు అందించాలన్నారు. కార్మికులకు ఈఎస్‌ఐ సౌకర్యం కల్పించడంతో 60 యేండ్ల నిండిన కార్మికులకు పెన్షన్ అందించాలన్నారు. కార్మిక సంఘాల నిర్మాణం కోసం 5 వేల గజాల స్థలంతో పాటు నిర్మాణానికి రూ. కోటి కేటాయించాలన్నారు. కార్మికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షలు, అంగవైకల్యం చెందితే రూ.8 లక్షలు సాధారణ మరణం చెందిన బాధిత కార్మిక కుటుంబానికి రూ.3 లక్షలు చెల్లించాలన్నారు. కార్మికుల పిల్లలకు కేజీ టూ పీజీ ఉచిత విద్యను అందించాలన్నారు. కార్మికులకు న్యాయం చేసి ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు రాములు(మెదక్), బండారి కల్లెడి గంగాధర్(నిజామాబాద్), గిన్నారం మహేందర్(వరంగల్), ఐస్కె దశరథం( నల్లస్వామి (హన్మకొండ) తదితరులు పాల్గొన్నారు.

## బెజ్జంకిలో ఉచిత వైద్య శిబిరం

**బెజ్జంకి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి వినోద్‌బాబ్జి ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు విధులతో పాటు ఆరోగ్యంపై దృష్టిసారించాలన్నారు. పారిశుధ్య పనులు నిర్వహించే సమయంలో మాస్క్ ధరించాలని ఇంటికి వెళ్లిన తర్వాత సబ్బుతో చేతులను శుభ్రంగా చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రవీణ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కుకునూరుపల్లి ఎంఇఒగా బచ్చలి సత్తయ్య

**కొండపాక, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** కుకునూరుపల్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న బచ్చలి సత్తయ్యను రెండు రోజుల క్రితం కుకునూరుపల్లి మండల విద్యా శాఖ అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు అయన తెలిపారు. ఎంఈఓగా నియమకం కాకాముందు మండల నోడల్ అధికారిగా వ్యవహరించారు. కుకునూరుపల్లి పాఠశాలకు అయన వచ్చిన 10 నెలల కాలంలోనే ఎంఈఒగా పదోన్నతి పొందడంపట్ల ఉపాధ్యాయులు, ఆయన స్వగ్రామం లకుడారం ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం 10వ తరగతిలో 12 మంది విద్యార్థులు బాసర ట్రిబుల్ ఐటిలో సీట్లు సాధించడానికి అయన ఎంతో కృషి చేశారు. ఆయన విద్యపట్ల చూపుతున్న శ్రద్దకు పదోన్నతి పొందడం గర్వకారణంగా ఉందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదలకు విద్యనందించడానికి తనవంతుగా మరింత కృషి చేస్తానని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజల సహకరంతో పాఠశాలను విద్యలో జిల్లాలోనే మొదటి స్థానంలో ఉండేలా కృషి చేస్తానని వివరించారు.

## పంట పొలాలను పరిశీలించిన ఎడిఎ

**రాయపోల్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలోని వరి పంట పొలాలను గజ్వేల్ డివిజన్ ఏడిఏ బాబునాయక్, రాయపోల్ ఏఓ నరేష్ పరిశీలించి రైతులకు పలు అంశాలపై అవగహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రత్తి, వరిలో వచ్చే చీడ పీడల మరియు తెగుళ్ల నివారణ కోసం రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటించడం ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చని తెలిపారు.అదే విధంగా వరిలో కాండం తొలుచు పురుగు, కంపునల్లి, గింజ మచ్చ తెగులు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు క్లోర్ ఫైరిపాస్ 20 శాతం,ఈసి 400 మీ.లీ+ప్రొపికొనజోల్ 25 శాతం ఈసి 20 మీ.లీ ఎకరానికి కలిసి పిచికారి చేయాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన మండల వ్యవసాయాధికారి

**జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త):** మండలంలోని బస్వాపూర్, తిమ్మాపూర్ గ్రామాల్లో రైతులు సాగుచేస్తున్న పత్తి, వరి, మొక్కజొన్న తదితర పంటలను మండల వ్యవసాయాధికారి యు.వసంతరావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పంటలకు చీడపీడల బెడద ఎక్కువైనట్లు గమనించడం జరిగిందని, పత్తి పంటలో రసం పీల్చే పురుగులు, పొగాకు లద్దె పురుగును గమనించినట్లు తెలిపారు. వీటి నివారణకు గానూ లీటరు వేప నూనెను లేదా 60 మిల్లీలీటర్ల ఇమిడ క్లోప్రిడ్ లేదా అసిటమాప్రైడ్ 100 గ్రాములు లేదా అసిఫేట్ 300 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలుపుకొని పది రోజుల వ్యవధిలో రెండుసార్లు పైపాటుగా పిచికారి చేసుకోవాలని అన్నారు. వరిలో బ్యాక్టీరియల్ ఆకు ఎండు తెగులును నివారించడానికి ఒక గ్రాము ప్లాంట మైసిన్ మరియు 30 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్‌ను 100 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి కిరణ్, రైతులు పాల్గొన్నారు.

## కోతకు ఆయిల్‌ఫామ్ పంట..

## రైతుల కళ్లల్లో ఆనందం

**మర్కుక్, సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త):** నాలుగేళ్ల తర్వాత ఆయిల్‌ఫామ్ కోతకు రావడంతో రైతులు ఆనందంగా ఉన్నారని మండల వ్యవసాయాధికారి డాక్టర్ టి.నాగేందర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని ఇప్పలగూడెం గ్రామానికి చెందిన సామల సంజీవరెడ్డి సాగుచేసిన ఆయిల్‌ఫామ్ తోటలో మొదటిసారిగా కోతకు రావడంతో కోతను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ మొదటిసారి ఇప్పలగూడెంలో ఆయిల్‌ఫామ్ కోతను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఆయిల్‌ఫామ్ గెల పరిమాణము, బరువు ఆశించిన స్థాయి వచ్చిందని, రైతు సాగు చేసిన పది ఎకరాలలో సుమారు నాలుగు నుండి ఐదు టన్నుల దిగుబడి రావడంలో ఏమాత్రం సందేహం లేదని పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ సాగుచేసిన రైతులందరికీ ఇది శుభసూచకమని అన్నారు. ఈ పంటను నేరుగా నంగునూరు మండలంలోని నర్మెట్టలో గల ఫ్యాక్టరీలోకి తరలించడం జరుగుతుందని తెలిపారు. చాలా మంది రైతులకు ఆయిల్‌ఫామ్ పంటలపై అవగాహన లేక నష్టపోతున్నారని, సంజీవరెడ్డి లాంటి రైతులను స్వయంగా చూసి మండలంలో మరింత ఆయిల్‌ఫామ్ సాగు వ్యాప్తి చెందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏఈఓ రజనీకాంత్, విష్ణువర్ధన్, ఆయిల్‌ఫెడ్ అధికారి విజయ్, రైతులు పాల్గొన్నారు.

### మాజీ ఎంపిపి మృతదేహానికి నివాళులర్పించిన హరీష్‌రావు

**నంగునూర్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని నర్మెట గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి సీనియర్ నాయకురాలు లచ్చవ్వ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె మృతదేహానికి శుక్రవారం మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని తెలిపారు. అలాగే గ్రామంలో బిఆర్‌ఎస్ కార్యకర్తలతో పాటు మరో వ్యక్తి మృతి చెందడంతో బాధిత కుటుంబీకులను పరామర్శించారు. ఆయన వెంట నాయకులు జాప శ్రీకాంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అజిత్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న జయరాజు

## రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజు

**జోగిపేట, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా రెండు లక్షల రుణమాఫీ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజు అన్నారు. శుక్రవారం జోగిపేటలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్నప్పటకీ, ఇంకా మాఫీకాని రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని విమర్శించారు. సాంకేతిక కారణాల పేరిట రుణమాఫీ విషయంలో ప్రభుత్వం కాలక్షేపం చేస్తుందన్నారు. దీంతో కొత్త రుణాలు లభించక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తక్షణమే రుణమాఫీ చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని, అలాగే రైతుభరోసా నిధులు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మాణిక్యం, సాయిలు, అందోలు డివిజన్ సిపిఎం కన్వీనర్ డి.విద్యాసాగర్, కమిటి సభ్యులు నాగభూషణం, రాములు తదితరులు పాల్గొన్నారు.

## శ్రమదానంలో పాల్గొన్న మండల ప్రత్యేకాధికారి గీత



స్వచ్ఛతహీ సేవా పనులు పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి గీత

**జోగిపేట, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** స్వచ్ఛతహీ సేవా కార్యక్రమాల్లో భాగంగా మండల పరిధిలోని అన్నాసాగర్, సంగుపేట గ్రామాల్లో జరుగుతున్న పనులను మండల ప్రత్యేకాధికారి గీత శుక్రవారం ఎంపిడివో రాజేష్, ఎంపివోలతో కలిసి ఆమె ఈ పనులను పరిశీలించారు. సంగుపేటలో శ్రమదానం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అన్నాసాగర్‌లో డంపింగ్‌యార్డు వద్ద చెత్తను తొలగించటంతోపాటు వైకుంఠదామంలో పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించారు.

## ఎవో లావణ్యకు ఆత్మీయ వీడ్కోలు




ఏఓ లావణ్యను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**న్యాల్‌కల్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** దశాబ్ద కాలం పాటు మండల వ్యవసాయాధికారిగా సేవలు అందించిన ఎన్.లావణ్య జహీరాబాద్ మండలానికి బదిలీ కావడంతో శుక్రవారం న్యాల్‌కల్‌లోని రైతువేదికలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారిగా విధులు నిర్వహిస్తూ రైతులకు అందుబాటులో ఉంటూ పంటల దిగుబడికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడంలో కృతార్థులైన లావణ్య రెండు పర్యాయాలు ఉత్తమ మండల వ్యవసాయాధికారిగి ఎంపికై జిల్లాస్థాయిలో అవార్డులు అందుకున్నారు. శుక్రవారం నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, జహీరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండంగారి తిరుపతిరెడ్డి, న్యాల్‌కల్, హద్నూర్ సొసైటీ చైర్మన్‌లు మడపతి సిద్దిలింగయ్యస్వామి, ఎక్కెల్లి జగన్నాథ్‌రెడ్డి, ఏడిఏ బిక్షపతి, తహసీల్దార్ భూపాల, మండల వ్యవసాయాధికారి అవినాష్ పాల్గొన్నారు.

## ఎంఈఓను సన్మానించిన ఉపాధ్యాయులు



ఎంఈఓ భీమ్‌సింగ్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

**మునిపల్లి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** మండల విద్యాధికారిగా బాధ్యలు చేపట్టిన భీమ్‌సింగ్‌ను ఉపాధ్యాయులు(టిపిటిఎఫ్ సభ్యులు) శుక్రవారం మునిపల్లిలోని ఎంఆర్‌సి కార్యాలయంలో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. మండలంలో ఎంఈఓగా సేవలు అందించి కొండాపూర్ మండలానికి బదిలీపై వెళుతున్న దశరథ్‌ను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో టిటిటిఎఫ్ టీం సభ్యులు భాస్కర్,లక్ష్మణ్, గోవర్ధన్, ముజాఫరుద్దీన్, అమినోద్దీన్, సంతోషమ్మ, సుభాష్, అనురాధ, నాగేశ్వర్, సాయిలు, వీరయ్య, కవిత, వనిత, శ్రీనివాస్,నవీన్, నాగేశ్వర్, వినోద, యశోధ, శైలజ, వసంత్, ప్రభాకర్, రవి పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందచేసిన ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ టౌన్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందచేశారు. నియోజకవర్గంలోని కంగ్టి మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన బాధితులకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందచేశారు. కార్యక్రమంలో నాయకులు వినోద్ పాటిల్, జ్ఞానేశ్వర్ పాటిల్, పల్లవి పరశురాం, ఫరూఖ్, మాజీ సర్పంచ్ జైపాల్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

**కంగ్టి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చాప్ట(బి) గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సదర్బంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అంబేద్కర్ చూపిన బాటలో పయనించాలన్నారు. అంబేద్కర్ భారత దేశానికి అందించిన సేవలు కలకాలం గుర్తుండిపోతాయన్నారు. కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, తహసీల్దార్ విష్ణుసాగర్, ఎంపిడిఓ సత్తయ్య, ఎంపిఓ సుభాష్, డిప్యూటీ తహసీల్దార్ జుబేర్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజచేస్తున్న సంజీవరెడ్డి

# చైర్మన్‌పై దాడి పట్ల టేక్మాల్‌లో బిఆర్‌ఎస్ నిరసన

**టేక్మాల్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** టేక్మాల్ సొసైటీ చైర్మన్ యశ్వంత్‌రెడ్డిపై కాంగ్రెస్ డెరెక్టర్ సత్యనారాయణ దాడిచేయటం అప్రజాస్వామికం అని బిఆర్‌ఎస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. టేక్మాల్ చౌరస్తా నుండి టేక్మాల్ పోలీస్‌స్టేషన్ వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. దాడులను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ నాయకుల్లారా.. ఖబర్ధర్ అంటూ నిరసన కొనసాగింది. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు వీరప్ప మాట్లాడుతూ 30 ఏళ్లచరిత్రలో ఎప్పుడూ ఇలాంటి సంఘటనలు చూడలేదన్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ దాడులను ప్రోత్సహించటం సరికాదన్నారు. మండల నాయకులు కొందరు దాడులకు మద్దతు తెలపడం సిగ్గుచేటని విమర్శించారు. కాంగ్రెస్ డెరెక్టర్లు పెట్టిన అవిశ్వాసం వీగిపోవడంతోనే సహనం కోల్పోయి దాడుల కుట్రలకు తెరలేపారన్నారు. ఏ పార్టీలోనైనా భౌతిక దాడులను ప్రోత్సహించటం సరికాదన్నారు. అనంతరం సిఐ రేణుక



టేక్మాల్‌లో ర్యాలీ తీస్తున్న బిఆర్‌ఎస్ నాయకులు

రెడ్డికి చైర్మన్ జరిపిన దాడికి పాల్పడిన వ్యక్తులపై హత్యయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందజేశారు. లేకుంటే పెద్ద ఎత్తున్న ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఇందులో పార్టీ నాయకులు సిద్దయ్య, బసంత్‌రావు, రమేష్‌నాయక్, రవి, సలీం, సుధాకర్, గోవిందచారి,బన్నయ్య. మల్లేశం, యాదయ్య, రాజేందర్, హన్మగౌడ్, సాయిబాబా పాల్గొన్నారు.



బదిలీ అయిన ఉపాధ్యాయిన శైలజ దంపతులను సన్మానిస్తున్న ఎంఈఓ

## ఉద్యోగ జీవితంలో బదిలీలు సహజం : ఎంఇవో

**పాపన్నపేట, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** ఉద్యోగ జీవితంలో బదిలీలు సహజమని మండల విద్యాధికారి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని నరసింగరావు పల్లి గిరిజన తండా ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి బదిలీపై వెళుతున్న శైలజకు శుక్రవారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్బంగా ఎంఈఓ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతై శైలజ విద్యా ప్రమాణాల మెరుగుకు అందచేసిన సేవలను అభినందనీయమన్నారు.

**గిరిజన విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ...**

పాఠశాల నుంచి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయిని శైలజ సొంత నిధులతో 60 మంది విద్యార్థులకు ప్లేట్లు అందచేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అంజాగౌడ్, భట్టు నాగరాజు, సంధ్యారాణి, మాజీ విద్యా కమిటి చైర్మన్ హరిసింగ్, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఓపెన్ స్కూల్ ఒక వరం...**

**పాపన్నపేట, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** చదువును మధ్యలో మానేసిన వారికి ఓపెన్ స్కూల్ ఒక వరంలాంటిదని ఎంఈఓ ప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పాపన్నపేటలోని ఓపెన్ స్కూల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఓపెన్ స్కూల్, కళాశాలలో పరీక్షలకు రాసేందుకు ఈ నెల 30వ తేదీవరకు ఫీజును చెల్లించాల్సి ఉంటుందన్నారు. అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, ఓపెన్ స్కూల్ అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ రియాజ్, ఉపాధ్యాయులు వెంకటేశం, అంజాగౌడ్, ప్రవీణ్, కృష్ణకాంత్, యాదయ్య, అనిల్, నరసింహులు, నింగప్ప, రమేష్, జాకీర్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సిసితోనే విద్యార్థుల్లో దేశభక్తి

### -ఆర్మీ కమాండింగ్ ఆఫీసర్ రేమస్ సరియల్

**పాపన్నపేట, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** ఎన్‌సిసిలో పాల్గొన్న విద్యార్థుల్లో దేశభక్తి పెరుగుతుందని ఆర్మీ కమాండింగ్ ఆఫీసర్ రేమస్ సరియల్ అన్నారు. శుక్రవారం పాపన్నపేటలోని ఎన్‌సిసి కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్బంగా పాపన్నపేట సిటిఓ ప్రవీణ్‌కుమార్‌తో కలిసి మాట్లాడుతూ దేశసేవ చేయాలనుకున్న విద్యార్థులకు ఎన్‌సిసి ఒక ప్లాట్ఫామ్ అని గుర్తు చేశారు. ఎన్‌సిసిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి గణతంత్ర దినోత్సవం సందర్బంగా క్యాంపుకు ఎంపికవుతారన్నారు.ఎన్‌సిసి ఏ సర్టిఫికెట్‌తో విద్యార్థులకు ఉన్నత విద్యకు, పోటీ పరీక్షలకు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఫొటోగ్రాఫర్‌గా శ్రీకాంత్

**పాపన్నపేట, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురష్కరించుకుని ఉత్తమ ఫోటోలకు, ఫోటో గ్రఫీ పోటీలు నిర్వహించారు. పోటీల్లో మండల కేంద్రమైన పాపన్నపేటకు చెందిన పుర్ర శ్రీకాంత్ పాల్గొని మెదక్ జిల్లా ఉత్తమ అవార్డును జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ చేతుల మీదుగా అవార్డును, ప్రశంసా పత్రం, మెమోంటోలను అందుకున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న చారిత్రక స్థలాలు, పర్యటక కేంద్రాలు, ఏకో టూరిజం అంశాలపై ఫోటోలు తీయించగా శ్రీకాంత్ ఏడుపాయల క్షేత్రంలోని లక్ష్మీ నగర కమాన్ నుంచి ఏడుపాయల వరకు 7కిలో మీటర్లు క్షేత్రానికి వెళ్లే దారిలో ఏడు రోడ్డు మలుపులు ఏడు నది పాయలను ప్రత్యేకంగా ఆకర్షణీయంగా ఫోటోలు తీసి పోటల్లో ఉంచగా ఉత్తమ ఫలితం దక్కింది. ద్వితీయ బహుమతి మెదక్‌కు చెందిన ఈశ్వర, తృతీయ బహుమతి దర్శన్, నాల్గవ బహుమతి పాపన్నపేట మండలం ఎల్లాపూర్‌కు చెందిన ప్రతాప్‌లు అందుకున్నారు. అవార్డులు అందుకున్న వారిని ఫోట గ్రాఫర్‌ల యూనియన్ బాధ్యులు ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



ఉత్తమ ఫోటో గ్రాఫర్ అవార్డు అందుకుంటున్న శ్రీకాంత్



లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**పెద్దశంకరంపేట, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** తహసీల్దార్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా తహసీల్దార్ గ్రేసీబాయ్ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేయడంతో పాటు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శరణప్ప, మండల బీజేపీ అధ్యక్షులు కోణం విఠల్, కార్యాలయ సిబ్బంది వీరమణి, విజయ నిర్మల, భవాని, నాగరాణి, దినేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దేవుని ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి : ఎమ్మెల్యే

**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** దేవుని ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని కేథిడ్రల్ చర్చి 78వ ఆవిర్బావ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మెదక్ కేథిడ్రల్ చర్చి పెద్దలు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు.అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ చర్చి వార్షికోత్సవంలో పాల్గొనడం సంతోషకరంగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, కౌన్సిలర్ దాయర లింగం, దొంతి లక్ష్మి ముత్యంగౌడ్, ప్రవీణ్‌గౌడ్, బొజ్జ పవన్, రాగి అశోక్, సమీ, ఎస్‌డి. కృష్ణ, పోచేందర్, శ్రీనివాస్ చౌదరి, పేరూరి శంకర్, బాని, మందుగుల గంగాధర్, సంగమేశ్వర్, సంపత్ పాల్గొన్నారు.

**త్యాగానికి ప్రతీక కొండా లక్ష్మణ్ బాపూజీ..**



లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

త్యాగానికి ప్రతీక కొండా లక్ష్మణ్ బాపూజీ అని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని స్థానిక రాందాస్ చౌరస్తాలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## తపస్ నూతన కార్యవర్గం

**పెద్దశంకరంపేట, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** తపస్ (టీపీయూఎస్) నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్లం, చల్లా లక్ష్మణ్‌లు శుక్రవారం తెలిపారు. పెద్దశంకరంపేట మండలం తపస్ అధ్యక్షులుగా గుజ్జరి రవి (ప్రభుత్వ ఉన్నత పాఠశాల పెద్దశంకరంపేట), ప్రధాన కార్యదర్శిగా కౌన్సిరాం జాదవ్ (ప్రభుత్వ ఉన్నత పాఠశాల పెద్దశంకరంపేట) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు వివరించారు. పెద్దశంకరంపేట మండలంలో తపస్ సంఘం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. తమను ఎంపిక చేసినందుకు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు.

## టిపిటిఎఫ్ మండల అధ్యక్షుడిగా కొండన్ లింగంగౌడ్

**కొల్చారం, సెప్టెంబర్27 ప్రభాతవార్త:** టీపీటీఎఫ్ మండల కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సంగయ్య పరిశీలకులుగా, రాష్ట్ర కౌన్సిలర్ కె. యాదగిరి ఎన్నికల అధికారిగా, ఎం. సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి ఎండి. నజీరుద్దీన్‌ల ఆధ్వర్యంలో ఈ ఎన్నికలను నిర్వహించారు. టీపీటీఫ్ మండల కమిటీ అధ్యక్షులు కొండన్ లింగం గౌడ్ (యూపీఎస్ పైతర), ఉపాధ్యక్షులు ఎ. రమణ, మహిళా ఉపాధ్యక్షులుగా మాధవి, ప్రధాన కార్యదర్శిగా యాదగిరి, కార్యదర్శిగా డి. శివకుమార్, మహిళా కార్యదర్శిగా కె. భవాని, జిల్లా కౌన్సిలర్లుగా జగదీశ్వర్, రవీందర్‌రెడ్డి, వీర్ కుమార్, కమలలను ఎన్నుకున్నారు.

# ప్రజావాణిలో 'ధరణి' సమస్యలు పరిష్కారమయ్యేనా..?

### ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాలయాల్లో 'ప్రజావాణి'

**మెదక్ అర్బన్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** ప్రజావాణిలో ధరణి పెండింగ్ సమస్యలు పరిష్కారమయ్యేనా.. అనే ప్రశ్నకు అవును అనే సమాధానమే చెప్తున్నారు రెవెన్యూ అధికారులు. ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని ప్రభుత్వం ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఎప్పటికప్పుడు రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రతి సోమవారం ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేసి ధరణి పెండింగ్ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. దీంతో తహసీల్దార్లు ప్రజావాణి ఏర్పాటుచేసి పెండింగ్ ధరణి సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఎన్నో రోజులుగా పెండింగ్‌లో ఉన్న ధరణి సమస్యల పరిష్కారం కోసం రైతులు, ప్రజలు తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్నా ఇప్పటికీ ధరణి సమస్యలకు పరిష్కారం దొరకలేదు. రైతులు, ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ధరణి పెండింగ్ సమస్యలను పరిష్కరించుకోవాలని రెవెన్యూ అధికారులు సూచిస్తున్నారు.

దశలవారీగా పెండింగ్ దర ఖాస్తులను పరిష్కరిస్తామని చెప్తున్నారు. ప్రతి దర ఖాస్తుకు వారం రోజుల్లో రాత పూర్వకంగా సమా ధానం ఇవ్వనున్నారు. ప్రభుత్వం త్వర్లో కొత్త రెవెన్యూ చట్టం తీసుకురానున్న నేపథ్యంలో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నారు.

**కలెక్టర్ ప్రత్యేక చొరవ...**

ధరణి పెండింగ్ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ఇటీవల కలెక్టరేట్‌లో మండలాల వారీగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. తరచుగా తహశీల్దార్ కార్యాలయాను సందర్శిస్తూ మండల తహశీల్దార్‌లు, సిబ్బందికి సూచనలు చేస్తున్నారు. ప్రతి వారం రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేస్తున్నారు.



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్

**క్షేత్రస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం...**

దేవుడు కనికరించినా.. పూజారి కనికరించడం లేదు అన్న చందంగా ఉంది క్షేత్రస్థాయిలో రెవెన్యూ సిబ్బంది తీరు. తహసీల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తులను నామమాత్రంగా స్వీకరిస్తూ పక్కన పడేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. చేసుకున్న దరఖాస్తు పరిష్కార దిశలో ఏ స్థాయిలో ఉందో చెప్పలేని పరిస్థితుల్లో రెవెన్యూ సిబ్బంది ఉన్నారని వాపోతున్నారు. కొందరు అధికారులైతే దరఖాస్తు దారులను చులకనగా చూస్తూ నవ్వుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



పిఆర్‌టియు మండల కార్యవర్గం దృశ్యం

## పిఆర్‌టియు మండల కార్యవర్గం

**సిర్గాపూర్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** మండల పిఆర్‌టియు నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల శాఖ అధ్యక్షులుగా కర్ర నర్సింగ్‌రావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్‌రెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలిగా శోభారాణి, అసోసియేట్ అధ్యక్షులుగా లక్ష్మణ్, కార్యదర్శులుగా నర్సగొండ, అష్రలీలను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని ఉపాధ్యాయులు శాలువాలతో సత్కరించారు.

## ఖమ్మంపల్లిలో గ్యాస్ ధృవపత్రాలు పంపిణీ

**మునిపల్లి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** మహాలక్ష్మి పథకంలో భాగంగా మండల పరిధిలోని ఖమ్మంపల్లిలో గ్యాస్ లబ్దిదారులకు సబ్సిడీ ధృవపత్రాలను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు అందచేశారు ఈ సందర్బంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గ్రామానికి 415 మంది లబ్దిదారులకు సబ్సిడీ పత్రాలు వచ్చాయని వాటిని లబ్దిదారులకు అందచేశామన్నారు. సబ్సిడీ కొరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శివకుమార్, గుడ్డు పటేల్, పాండు, ఆనంద్‌గౌడ్, ఫిరోజ్ ఖాన్, నవీన్, ప్రశాంత్, నగేష్, నర్సయ్య, శ్రీనివాస్, వీరేశం, ఎం నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## దస్తగిరిని పరామర్శించిన చైర్మన్ మచ్చేందర్

**నారాయణఖేడ్ టౌన్, సెప్టెంబురు 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ మైనార్టీ మండల అధ్యక్షులు దస్తగిరిని జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుబ్బపు మచ్చేందర్ శుక్రవారం పరామర్శించారు. దస్తగిరి భార్య మృతి చెందిన విషయం తెలుసుకున్న మచ్చేందర్ ఆయన నివాసానికి చేరుకుని పరామర్శించి మృతదేహానికి నివాళులర్పించి అంతక్రియల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సభ్యులు, ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ఎస్‌సి, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సభ్యులు రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్‌నాయక్, నారాయణఖేడ్ మాజీ ఎంఎస్‌సి మాజీ వైస్ చైర్మన్ బాసిత్, సిర్గాపూర్ మండల మాజీ జడ్పీటిసి సభ్యులు రాఘవరెడ్డి, నాగలగిద్ద మండల మాజీ ఎంపిపి ఉపాధ్యక్షులు పండరి యాదవ్, కంగ్టి మండల బిఆర్‌ఎస్ అధ్యక్షులు ఎస్కె గంగారాం ముదిరాజ్, మాజీ ఎంపిటిసి సభ్యులు అమృనాయక్, కద్పల్, కృష్ణపూర్ గ్రామాల మాజీ సర్పంచ్‌లు సంజీవరెడ్డి, కృష్ణరెడ్డి, మార్డి గ్రామ బిఆర్‌ఎస్ అధ్యక్షులు చెన్నరెడ్డి, జిఎంఆర్ సంస్థ ప్రతినిధి గుబ్బపు శ్రీనివాస్, అనుముల తుకారాం, మంద విఠల్, నార్య నాయక్, సోపాన్ తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతో రక్తహీనత నివారణ

**చౌటకూరు, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** సమతుల్య పోషక ఆహారం తీసుకుంటే రక్తహీనతను నివారించుకోవచ్చని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అమృతవాణి సూచించారు. చౌటకూరులోని అంగన్‌వాడి కేంద్రంలో శుక్రవారం ఏడవ పోషన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నేటి కిశోర బాలికలు రేపటి మహిళా శక్తులు అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్రంలో గర్భిణీలకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్బంగా అమృతవాణి మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రాల్లో ఆరోగ్యలక్ష్మిపథకం ఎస్‌ఎష్‌ఎఫ్‌సి కార్యక్రమాలను నిర్వహించాలని, నాణ్యతతో కూడిన ఫ్రి స్కూల్ విద్యపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్ హరిహరన్, ఏఎన్ఎం అనసూయమ్మ, అంగన్‌వాడి టీచర్లు అనసూయ, నాగమణి, దుర్గమ్మ, మరియమ్మ, సత్యనీల, ఆయలు సంగీత, సుభద్ర, గర్భిణీలు, బాలితంలు, చిన్నారులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

**మనూర్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని డవ్వూర్ గ్రామంలో రైతులు సాగుచేస్తున్న పత్తి, కంది పంటలను శుక్రవారం శాస్త్రవేత్తలు పరిశీలించారు. ఎఆర్‌ఎస్ తోర్నాల శాస్త్రవేత్త శ్రీజయ, ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ రాహుల్ విశ్వకర్మ, ఉద్యానవన శాస్త్రవేత్త సరిత, శ్వేత, ఏడిఓ నూతన్‌కుమార్, మండల వ్యవసాయాధికారి మహేష్ చౌహాన్, వెంకటేశంలు పంటలను పరిశీలించి అధిక దిగుబడికి రైతులకు పలు సూచనలు చేశారు. పత్తిపంటలో పోషక లోపంతో ఆకులు కాయపిందే రాలిపోవడం గమనించి నట్లు, నివారణకు 13-0-45(మల్టీ-కె) 10 గ్రాములతోపాటు హెక్సకొనోజోల్ 2 మిల్లీ లీటర్లు నీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. కంది పంటలో వెర్రి తెగులను గుర్తించామని, తెగులు నివారణకు స్పైరో మేసిఫెన్ 1 మిల్లీ లీటరు లీటరు నీటిలో కలిపి పంటకు పిచికారి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓలు ప్రవీణ్‌కుమార్, వెంకటేశం, సంగమేశ్వర్, ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.

## కాళుబాబా ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే

**కంగ్టి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సర్దార్ తండాలో కొలువున్న కాళుబాబా ఆలయాన్ని శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజవరెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేను అర్చకలు స్వాగతం పలికారు. అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాసనసభ ఎన్నికల సందర్బంగా సంజీవరెడ్డి శాసన సభ్యులుగా శాసనసభ మెట్లు ఎక్కితే కాళుబాబా ఆలయం వరకు మోకాళ్లపై వచ్చి దర్శించుకుంటానని తండావాసి మొక్కుకుని ఉండగా శుక్రవారం కార్యకర్త మొక్కును చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు, మాజీ సర్పంచ్‌లు, కాంగ్రెస్ నాయకులు దామ నాగన్న, పల్లవి పరశురాం, ఫారూఖ్, కుర్తె శ్రీనివాస్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, డేవిడ్, తండావాసులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు: సిఐ

**టేక్మాల్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని అల్లాదుర్గం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రేణుకరెడ్డి అన్నారు. టేక్మాల్ వచ్చిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ టేక్మాల్ సొసైటీ చైర్మన్ యశ్వంత్‌రెడ్డిపై జరిగిన దాడిని రాజకీయం చేస్తూ శాంతి భద్రతలకు విఘా తం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కేసులతో కూడిన చర్యలు తప్పవన్నారు. ఇందులో టేక్మాల్ ఎస్ఐ రాజేష్, సిబ్బంది అన్నారు.

## నర్సాపూర్‌ను ప్లాస్టిక్ రహిత మున్సిపల్‌గా తీర్చిదిద్దుదాం

### -మున్సిపల్ చైర్మన్ ఆశోక్‌గౌడ్

**నర్సాపూర్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** నర్సాపూర్ మున్సిపాలిటీని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దటానికి కృషి చేయాలని చైర్మన్ ఆశోక్‌గౌడ్ పిలుపు నిచ్చారు. శుక్రవారం స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ బాలుర గిరిజన కళాశాలలో స్వచ్ఛపైడ్ కార్యమ్రాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆశోక్ గౌడ్ మాట్లాడుతూ స వ్చచ్ఛతా హీ సేవా కాంపెయిన్ 2024 భాగంగా విద్యార్థులకు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం ఉద్దేశాన్ని విద్యార్థులకు వివరిస్తూ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అంతేకాకుండా ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్‌తో పాటు కమీషనర్ డాక్టర్ ర ఆమకృష్ణారావు, ప్రిన్సిపల్ బలరాం, సానిటరీ ఇన్సెపెక్టర్ మురళీ, ఇంజనీర్ శ్రీకాంత్, వార్డు ఆఫీసర్లు రాములు, సురేష్, మున్సిపల్ సిబ్బంది, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయలకు భవాని స్వాముల పాదయాత్ర

**పాపన్నపేట, సెప్టెంబరు 27, ప్రభాతవవార్త:**

భవాని మాత మాలను ధరించి దీక్షలు చేపట్టిన భక్తులు సుదీర్ఘ పాదయాత్ర (65 కిలోమీటర్లు) నిర్వహించి మండల పరిధిలోని ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయానికి శుక్రవారం చేరుకున్నారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం కొండాపూర్ సంగ్రామ్ మహారాజ్ ఆశ్రమం నుంచి 10 మంది భవాని మాత మాలను ధరించిన స్వాములు ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం వరకు పాదయాత్రగా చేరుకున్నారు. ఏడుపాయలకు చేరుకుంటున్న పాదయాత్రీకులు మండల పరిధిలోని బాచారం గ్రామానికి చేరుకోగానే భజరంగ్ దళ్ నాయకులు బొలకృష్ణ ఆధ్వర్యంలో స్వాములకు పండ్లు అందచేశారు. పాదయాత్రగా ఏడుపాయలకు అమ్మవారి నామస్మరణతో చేరుకోవడం సంతోషంగా ఉందని స్వాములు ఆనందం వ్యక్తం చేశారు.